వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 28 విశాఖపట్నం, 2 నవంబరు 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## మహిళా పారిశ్రామిక వేత్తలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహిళలు పారిశ్రామిక వేత్తలుగా మారడం ఎంతో శుభ పరిణామమని రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడులు- ప్రాథమిక వసతులు, వాణిజ్యం ,ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్ నాధ్ అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక హోటల్ నందు అసోషియేషన్ ఆఫ్ లేడి ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1993 నుంచి ఈ సంస్థ ప్రారంభించి సుమారు 70వేల మందికి శిక్షణ ఇచ్చి అందు 10వేల మంది మహిళలు పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చెందడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ సందర్భగా 100 మంది మహిళలకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమల ప్రభుత్వ సలహాదారు వీరా రెడ్డి, అసోషియేషన్ ఆఫ్ లేడి ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా సభ్యులు, ఇంటర్ నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసోషియేషన్ ఆఫ్ లేడి ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా ఒప్పందంలో భాగంగా మన ప్రాంతంలో 100 మంది మహిళలకు శిక్షణ ఇచ్చి పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడం జరుగుతుందన్నారు. అందులో 75 మంది మహిళలు ఫుడ్ ప్రోససింగ్ నందు, మిగిలిన 25 మంది గార్మెంట్స్, టెక్స్ టైల్స్ రంగం నందు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విమెన్ ఎంటర్ప్రైజెస్ అనేటటువంటివి స్మాల్ అండ్ మైక్రో ఎంటర్ప్రైజెస్ లో ఎక్కువ ఉంటాయన్నారు. పారిశ్రామికవేత్తలుగా మహిళలను తయారు చేసే ఉద్దేశంతో చేపట్టినటువంటి కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం తరఫు నుంచి శాఖకు సంబంధించిన అధికారులు వీరందరూ కూడా కొరియా వెళ్లడం జరిగిందన్నారు. అసోషియేషన్ ఆఫ్ లేడి ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా నిర్వహణ నిమిత్తం విశాఖపట్నం లో గాని, అనకాపల్లిలో గాని 25 నుండి 30 ఎకరాల భూమిని కేటాయించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలన్ని మహిళల పేరునే చేస్తున్నారని , వై.ఎస్. ఆర్ ఆసరా, వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ తదితర కార్యక్రమాల ద్వారా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. మహిళ పారిశ్రామికవేత్తలకి కావలసినటువంటి సహకారం ప్రభుత్వ నుంచి అందిస్తామని మంత్రి అన్నారు.

## అమరావతి రైతుల పాదయాత్రపై హైకోర్టు కీలక తీర్పు




హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రైతుల పాదయాత్రను నిలిపివేయాలని కోరుతూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టేసింది. పాదయాత్రలో ఐడీ కార్డులు ఉన్నవారే పాల్గొనాలని ఉత్తర్వులు జారీ చేసింది. రైతులకు వెంటనే ఐడీ కార్డులు అందించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేసింది. రైతులకు సంఘీభావం తెలియజేసేవారు ఏ రూపంలోనైనా తెలపవచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి ఉండాలంటూ ధర్మాసనం మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది.

అసెంబ్లీ టు అరసవెల్లి పేరుతో అరసవెల్లిలోని శ్రీ సూర్యనారాయణస్వామి దేవస్థానం వరకు అమరావతి రైతులు సెప్టెంబరు 12వ తేదీన పాదయాత్రను ప్రారంభించారు. ఏకైక రాజధానిగా అమరావతినే ఉంచాలనేది వీరి ప్రధాన డిమాండ్. యాత్ర దారిపొడవునా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. రామచంద్రాపురం చేరుకున్న తర్వాత కోర్టు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని, ఐడీ కార్డులు లేవంటూ పోలీసులు అడ్డుకోవడంతో తాత్కాలికంగా వాయిదా పడింది.

దీనిపై రైతులు కోర్టును ఆశ్రయించగా వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది. పాదయాత్రలో పాల్గొనే రైతులందరికీ వెంటనే ఐడీకార్డులు ఇవ్వాలంటూ పోలీసు అధికారులను న్యాయస్థానం ఆదేశించింది. రామచంద్రాపురంలోని ప్రయివేటు స్థలంలో నిలిపివుంచిన రైతుల దివ్యరథంలో ఉన్న సీసీ కెమెరాల హార్డ్ డిస్క్‌ను డీఎస్పీ బాలచంద్రారెడ్డి స్వాధీనం చేసుకున్నారు. ఇంతవరకు దాన్ని కోర్టులో సబ్‌మిట్ చేయకపోవడంతో దీనిపై కూడా రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## భారత్‌తో ఆస్ట్రేలియా కు బలమైన దౌత్య సంబంధాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత దేశంలో బలమైన దౌత్యసంబంధాలను ఆస్ట్రేలియా కలిగి ఉందని ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సారా కిర్లేవ్ అన్నారు. మంగళవారం ఆమె ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఆస్ట్రేలియా విశ్వ విద్యాయాలలో కలసి పనిచేయడానికి ఇటీవల జరిగిన చర్చలు తదితర అంశాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వివరించారు. ఏయూలో ఇప్పటికే జపనీస్ కార్నర్, అమెరికన్ కార్నర్ ఏర్పాటు అయ్యాయని, ఇదే తరహాలో ఆస్ట్రేలియా కార్నర్‌ను సైతం ఏర్పాటు చేయాలని ఏయూ వీసీ ప్రతిపాదించారు. ఏయూలో దశాబ్దాలుగా సార్క్ అధ్యయన కేంద్రం నిర్వహిస్తున్నామన్నారు. బలమైన మెరైన్ లివింగ్ రిసోర్సెస్, సివిల్ ఇంజనీరింగ్, మెరైన్ ఇంజనీరింగ్, నేవల్ ఆర్కిటెక్చర్ విభాగాలు ఉన్నాయన్నారు. విశాఖ నగరం ప్రత్యేకతలు, విశిష్టతలను ఆస్ట్రేలియా ప్రతినిధులకు వివరించారు.రక్షణ రంగాల ఉద్యోగులకు తాము నిర్వహిస్తున్న సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ పనితీరు, విధివిధానాలను అతిధులకు తెలియజేశారు.

అకడమిక్ సెనేట్ మందిరంలో 'ఇండో పసిఫిక్ భాగస్వామ్యంతో సహకారాన్ని బలోపేతం చేయడం-పరస్పరం మెరుగుపరచుకోవడం' అంశంపై నిర్వహించిన ప్యానల్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మేరిటైం బధ్రత, సహజ-మానవ ప్రమేయ విపత్తులు, పర్యావరణ మార్పులు, వాతావరణ మార్పులు అంచనా వేయడం తదితర అంశాలపై నిపుణులు చర్చించాలన్నారు. కాన్సులేట్ జనలర్ అధ్యక్షతన జరిగిన ప్యానల్ చర్చలో చెన్నై సెంటర్ ఫర్ చైనా స్టడీస్ డైరెక్టర్ జనరల్ కమోడోర్ ఆర్.ఎస్ వాసన్, సీనియర్ రిసెర్చ్ ఎనలిస్ట్ బాల సుబ్రహ్మణియన్,కీల్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ మేరిటైం స్ట్రాటజీ అండ్ సెక్యూరిటీ ఫెలో జస్టిన్ బుర్క్, సిపిపిఆర్(కోచి) రీసెర్చర్ సుసాన్ కోషి, ఐఎంయు(చెన్నై) సిఓఇ కమోడోర్ కె.డి జోషి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఇండోపసిఫిక్ ఎండీవర్ కమాండర్ మాల్ వైజ్,రాయల్ ఆస్ట్రేలియన్ నేవీ కెప్టెన్ ఫిలిపా హే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ తరపున కాన్సుల్ జనరల్ సారా కిర్లేవ్‌ను సత్కరించారు.

## వైఎస్సార్ అవార్డుల్ని ప్రదానం చేసిన జగన్-గవర్నర్, విజయమ్మ హాజరు



విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్, వైఎస్సార్ అచీవ్ మెంట్ -2022 అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. వరుసగా రెండో ఏడాది అవార్డుల ప్రదానం చేశారు. అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, విశిష్ట అతిథిగా ముఖ్యమంత్రి వైయస్.జగన్, ఆత్మీయ అతిథిగా వైయస్.విజయమ్మ హాజరయ్యారు.

వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన 35 మంది వ్యక్తులకు (30 సంస్థలకు) గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైయస్.జగన్ అవార్డులు అందజేశారు. వ్యవసాయం, కళలు, సంస్కృతి, సాహిత్యం, మహిళా శిశు సాధికారత, విద్య, జర్నలిజం, వైద్యం, పరిశ్రమలు వంటి రంగాలలో విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు 20 వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు, 10 వైఎస్సార్ అచీవ్ మెంట్ అవార్డులు అందజేశారు.

సామాన్యుల్లో ఉన్న అసామాన్యులకు, అసామాన్య సేవలందిస్తున్న మానవతా మూర్తులకు వరుసగా రెండో ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తరపున వైఎస్సార్ అచీవ్‌మెంట్, వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను ప్రదానం చేస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. ఈ అవార్డులను వ్యక్తులుగా, సంస్థలగా వారు చేసిన గొప్ప పనులకు ప్రదానం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ అవార్డులు తమ శ్రమతో, స్వేదంతో మనరాష్ట్ర చరిత్రను గొప్పగా లిఖిస్తున్న రైతన్నలకు ఏ ఒక్క రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో ఇస్తున్నామన్నారు. ఈ అవార్డులు మన సంస్కృతి, సాంప్రదాయాలకు దశాబ్దాలుగా వారధులుగా ఉన్నవారికి ఇస్తున్నట్లు జగన్ తెలిపారు.

ఈ అవార్డులు మన మహిళా రక్షణకు నిరంతరం పాటుపడే రక్షణ సారధులకు ఇస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు.ఈ అవార్డులు వెనుకబాటు మీద, అణిచివేత మీద, పెత్తందారీ పోకడల మీద దండయాత్ర చేస్తున్న సామాజిక ఉద్యమ కారులకు, భిన్నమైన కళాలకు, గళాలకు, పాత్రికేయులకు ఈ అవార్డులు ఇస్తున్నామన్నారు. ఈ అవార్డులు మన గడ్డమీద పుట్టి, వైద్య ఆరోగ్యరంగంలో మనిషి ప్రాణాలు నిలబెట్టడంలో అంతర్జాతీయ కీర్తి గడించిన మహామహులకు, అంతర్జాతీయంగా కీర్తి గడించిన మన పారిశ్రామిక దిగ్గజాలకు.. మనం ఈరోజు అందరిలో కొందరిని ఎంపిక చేసి అవార్డులు ఇస్తున్నామన్నారు.

(మిగతా 2లో)

## జిల్లా పోలీసులకు ఎం.ఏ.ఎస్.ఆర్.ఎం సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాల పునర్వ్యవస్థీకరణలో అనకాపల్లి జిల్లాలో అధిక శాతం పరిశ్రమలు ఉండటం వలన తరచూ ప్రమాదాలు సంభవిస్తుండడంతో అనకాపల్లి జిల్లా పోలీసులు ఈ పారిశ్రామిక ప్రమాదాలను ఎదుర్కొనేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో ఎం.ఏ.ఎస్.ఆర్.ఎం ట్రైనింగ్ సెంటర్, జె.ఎన్.ఫార్మాసిటీ, పరవాడ వారిని సంప్రదించగా తక్షణమే స్పందించి, అనకాపల్లి జిల్లా పోలీసులకు ఈరోజు ఫార్మసిటీలో జిల్లా ఎస్పీ గౌతమి శాలి సమక్షంలో శిక్షణను ప్రారంభించారు. పరిశ్రమలలో పరస్పర సహకారంతో మరియు వివిధ శాఖల సమన్వయంతో ప్రమాద తీవ్రతను తగ్గించడం, నివారించటం కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల పై జిల్లా పోలీసులకు మూడు రోజులు పాటు శిక్షణ ఇవ్వనున్నారు.పారిశ్రామిక భద్రత పై ప్రాథమిక అవగాహన కల్పించడం, పరిశ్రమలలో జరిగే ఎలక్ట్రికల్, కెమికల్ మరియు లిక్విడ్ తప్పిదాల వలన సంభవించే అగ్ని ప్రమాదాలను ఎదుర్కోనందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను మరియు ఉపాయాలను తెలపడం మరియు అగ్ని ప్రమాదాల నివారణకు ఉపయోగించే వివిధ రకాలైన ఫైర్ ఫైటింగ్ డ్రిల్ ను ఎమర్జెన్సీ వెహికల్ ను చూపించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఎటువంటి ప్రమాదం సంభవించిన మొట్టమొదటిగా ప్రజలు పోలీసులనే సంప్రదిస్తారు. ప్రాణాలను రక్షించే ఈ శిక్షణలో ప్రతి ఒక్కరూ పాల్గోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు పోలీసులు సులువుగా నివారించగలుగుతారు గాని, పరిశ్రమలలో జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక శిక్షణ లేకపోతే ఇతరులను రక్షించ లేకపోవడమే కాక, తమ ప్రాణాలకు ముప్పు కలుగుతుందన్నారు. అందుకోసం ఈ ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అడిగిన వెంటనే శిక్షణ ఇవ్వడానికి అంగీకరించిన ఎం.ఏ.ఎస్.ఆర్.ఎం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పరిశ్రమలలో అగ్ని మరియు ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ కు జిల్లా పోలీసులు తమ వంతు సాయం చేయడం కొరకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ శిక్షణకు జిల్లా వ్యాప్తంగా 32మంది పోలీసు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో

(మిగతా 2లో)

## వినియోగదారుల హక్కులపై రాష్ట్ర వ్యాప్త ప్రతిభా పోటీలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వినియోగదారుల హక్కులపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభాపోటీలు నిర్వహించనున్నట్లు అప్ కి అవాజ్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు పివిజి విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఇక్కడ డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కాన్ఫడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్ల సహకారంతో ఈ ప్రతిభా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 696 మండల కేంద్రాల్లో, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన నిర్వహించి తదుపరి ప్రతిభా పోటీలను నిర్వహిస్తామన్నారు. విజేతలకు ఆప్ కా అవాజ్ సంస్థ తరుపున బహుమతులు అందజేస్తామన్నారు. ఇందుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం నుంచి తగిన అనుమతులు తీసుకున్నామన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోనే అన్ని జిల్లా అధికార యంత్రాంగాల నుంచి తగిన సహకారం ఇవ్వాలని ప్రభుత్వం ఆయా జిల్లాల జాయింట్ కలెక్టర్లుకు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు.

(మిగతా 2లో)

## కేబుల్ బ్రిడ్జి ఘటనా స్థలికి ప్రధాని మోడీ



గుజరాత్ లోని మోర్బీ వద్ద కేబుల్ వంతెన కూలిన ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటికే ఈ ఘటనకు కారకులైన 10 మందిని అరెస్టు చేసిన పోలీసులు వారిని విచారిస్తున్నారు. మరోవైపు ఇవాళ ఘటనా స్థలిని ప్రధాని మోడీ సందర్శించారు. అనంతరం బాధితుల్ని ఆస్పత్రిలో పరామర్శించారు.

మోర్బీలో కేబుల్ వంతెన కూలిన స్థలాన్ని గుజరాత్ సీఎంతో పాటు ఇతర అధికారులతో కలిసి ప్రధాని మోడీ సందర్శించారు. ఈ ఘటనలో 135 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై స్థానిక బీజేపీ సర్కార్ పై మోడీ ఆగ్రహంగా ఉన్నారు. అసలే ఈ ఏడాది ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న తరుణంలో ఈ ఘటన

(మిగతా 2లో)

## ఆసుపత్రులలో వైద్యులు రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆసుపత్రులలో వైద్యులు రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు మరియు నర్సింగ్ సూపరింటెండెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు వైద్య సిబ్బంది కి సహకరించాలన్నారు. ఖచ్చితంగా సమయ పాలన పాటిస్తూ వైద్యులంతా రోగులకు సేవలందించాలన్నారు. ఆసుపత్రులలో ఉన్న సిసి కామెరాలను ఎల్లప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రతి వార్డులోనూ టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని మరమ్మత్తులు ఉంటే ఎప్పటికప్పుడు బాగు చేయించాలని సూచించారు. ఆసుపత్రులలో తప్పనిసరిగా మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. వార్డ్ మొత్తం ఎల్లప్పుడూ పారిశుధ్య సిబ్బంది ద్వారా పరిశుభ్రంగా ఉండేటట్లు

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

**వైఎస్సార్ అవార్డుల్ని ప్రదానం చేసిన జగన్-గవర్నర్, విజయమ్మ హాజరు**

జీవితంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్న 5 ఏళ్ల 3 నెలల కాలంలో తాను ఆచరించి చూపిన రైతు పక్షపాత, మహిళా పక్షపాత, నిరుపేద పక్షపాత విధానాలకు, సామాజిక న్యాయానికి, ప్రాంతీయ న్యాయానికి, వైద్య రంగంలో తీసుకొచ్చిన విప్లవానికి, మనదైన తెలుగుదనానికి, మన కళలు, సాంప్రదాయాలకు, మన శ్రమకు, పరిశ్రమకు వైఎస్సార్ ను గుర్తు చేసుకుంటూ ఈ అవార్డులు ఇస్తున్నట్లు జగన్ వెల్లడించారు. ఈ రోజు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డులు అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ జగన్ హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.

### జిల్లా పోలీసులకు ఎం.ఏ.ఎస్.అర్.ఎం సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ

రామ సుబ్బారావు, రాజ్యలక్ష్మి కోఆర్డినేటర్లు, ఇతర ఫ్యాకల్టీ మెంబర్లుగా శ్రీనివాసరావు మరియు మునిరత్నం నాయుడు తదితర ఫార్మా కంపెనీల ప్రతినిధులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు.

**వినియోగదారుల హక్కులపై రాష్ట్ర వ్యాప్త ప్రతిభా పోటీలు**

రాష్ట్రంలో తొలిసారిగా విశాఖ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు విశ్వనాథ్ చెప్పారు. ఆప్ కా అవాజ్ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని ఆయా సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ ఈ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి అవసరమైన సహకరం అందిస్తామన్నారు. వినియోగదారులకు అవసరమైన సేవలందించడానికి స్వచ్ఛందంగా ఈ సంస్థ కృషి చేస్తుందన్నారు. ఇందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ ఎస్ రామ కృష్ణ, రాష్ట్ర సమన్వయకర్త సుదర్శన్, పీఆర్వో మర్రి సత్యనారాయణ, సంస్థ రాష్ట్ర కార్యదర్శులు నరహరిశెట్టి శ్రీధర్, డాక్టర్ రాజులు మాట్లాడుతూ సంస్థ చేపడుతున్న పనులు, అవగాహన కార్యక్రమాలు విపులంగా వివరించారు. ప్రత్యేకంగా మురికివాడలు, లోతట్లు ప్రాంతాల ప్రజలకు వైద్యశిబిరాలు నిర్వహించి వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తామన్నారు.అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికలను ముందుగా వీరంతా అవిష్కరించారు.

### కేబుల్ బ్రిడ్జి ఘటనా స్థలికి ప్రధాని మోడీ

చోటు చేసుకోవడంతో బీజేపీ సర్కార్ పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ప్రధాని మోడీ ఘటనా స్థలికి వెళ్లి ప్రమాదంపై ఆరా తీశారు.

అనంతరం మోర్బీ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల్ని మోడీ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ఆరా తీశారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. మోడీ రాకతో మోర్బీ ఆస్పత్రి వద్ద భారీ ఎత్తున క్షతగాత్రుల బంధువులు తరలివచ్చారు. మోర్బీ ఘటనపై విపక్ష కాంగ్రెస్,ఆప్ ఇప్పటికే తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ఘటనకు బాధ్యతగా బీజేపీ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కేజ్రివాల్ డిమాండ్ చేస్తున్నారు. దీంతో మోడీ నష్టనివారణ చర్యలకు దిగారు.

**ఆసుపత్రులలో వైద్యులు రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలి**

చూడాలన్నారు. శానిటేషన్ పనులపై దృష్టి సారించాలని, నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నర్సింగ్ సిబ్బంది రోగుల పట్ల అంకిత భావంతో పనిచేసి సమయానికి మందులు అందిస్తూ, రోగులు త్వరగా కోలుకునేలా సేవలు అందించాలన్నారు. రోగులకు అందిస్తున్న ఆహార నాణ్యత పై దృష్టి సారించాలన్నారు.

ఈ సమావేశంలో ఎ.ఎమ్.సి ప్రిన్సిపాల్ డా. బుచ్చిరాజు, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.విశ్వమిత్ర, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, నర్సింగ్ సూపరింటెండెంట్లు , వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో పారిశ్రామికాభివృద్ధిపై సీఎం జగన్‌కు లేఖ



ఏపీలో పారిశ్రామికాభివృద్ధిపై సీఎం జగన్‌కు టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు లేఖ రాశారు

గుంటూరు: ఏపీలో పారిశ్రామికాభివృద్ధిపై సీఎం జగన్‌కు టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు లేఖ రాశారు. పారిశ్రామిక రంగం మూడేళ్లుగా అధోగతి పాలైందని టీడీపీ నేత యనమల ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో అన్ని వ్యవస్థలూ తిరోగమనంలో ఉన్నాయని, రూ.17లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయని ఆయన విమర్శించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత నిర్వీర్యమవుతోందని, రాష్ట్రానికి రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితి కల్పించారని సీఎంకు రాసిన లేఖలో యనమల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## త్రినాథ దేవస్థానం లో ఘనంగా గోపుజ

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన త్రినాథ స్వామి దేవస్థానంలో మంగళవారం గో అష్టమి సందర్భంగా గోపూజ నిర్వహించారు.గోపూజ నిర్వహించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు ధూపదీప నైవేద్యాలతో గోమాతను భక్తిశ్రద్ధలతో భక్తులు గోపూజ చేశారు అనంతరం ఆలయ అర్చకులు పద్మనాభ మహాపాత్రో మాట్లాడుతూ గో అష్టమి రోజు గోమాతకు పూజ చేసే ప్రాముఖ్యతను వివరించారు. గోమాత సాదు జంతువు, లక్ష్మి దేవి తో సమానంగా పూజిస్తారు.గోమాతకు పూజలు జరుపుకుంటే కుటుంబ సభ్యులు లంతా అష్ట ఐశ్వర్యాలతో తులాతుగుతారన్నారు. ఈ కార్యక్రమం లోప్రశాంత్ పాత్రో మహిళలు పాల్గొన్నారు.

# మే చివరి నాటికి ఈఎస్ఐ ఆసుపత్రి అందుబాటులోకి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడలో నూతన ఈఎస్ఐ ఆసుపత్రి వచ్చే ఏడాది మే చివరినాటికి అందుబాటులోకి వస్తుందని కాకినాడ ఎంపీ వంగా గీత వెల్లడించారు. కాకినాడ ఎంపీ వంగా గీత.. కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తితో కలిసి మంగళవారం కాకినాడ, సాంబమూర్తినగర్‌లో రూ. 100 కోట్లతో నిర్మితమవుతున్న వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కోవిడ్, భారీ వర్షాలు, వివిధ అనుమతులు రావడంలో జాప్యం తదితర అడ్డంకులు ఎదురైనప్పటికీ ఇప్పటికే 70 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేసి మే చివరి నాటికి అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్నట్లు వెల్లడించారు. మెడికల్ గ్యాస్ పైప్‌లైన్ వంటి వాటి ఏర్పాటుకు రూ. 9 కోట్లు ప్రత్యేకంగా మంజూరు కావాల్సి ఉందని.. ప్రస్తుతం ఈ దస్త్రం కేంద్ర ఫైనాన్స్ దగ్గర ఉందని తెలిపారు. ఈ పనులకు త్వరలోనే టెండర్ పిలవనున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా వ్యవస్థల ఏర్పాటు, క్వార్టర్ల నిర్మాణం వంటి వాటిని త్వరితగతిన పూర్తిచేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఒకవైపు నిర్మాణాలను పూర్తిచేస్తూ మరోవైపు ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన సిబ్బంది, ఇతర వసతుల ఏర్పాటుకు ప్రణాళికాయుతంగా పనిచేస్తున్నట్లు వివరించారు.

**ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా ఇస్తున్న ముఖ్యమంత్రి**

గతంలో ఎన్నడూలేని విధంగా ప్రస్తుతం గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీ తెలిపారు. పీహెచ్‌సీ మొదలు జిల్లాస్థాయి ఆసుపత్రి వరకు ప్రతి ఆసుపత్రిలోనూ పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. ఆసుపత్రులకు అవసరమైన మౌలికవ వసతులను కల్పించినట్లు తెలిపారు. తాను ఎంపీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు జిల్లాలో 14 పీహెచ్‌సీలు మంజూరయ్యాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా, ఆరోగ్య శ్రీ ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుతున్నాయన్నారు. కాకినాడ జీజీహెచ్‌లో రూ. 10 కోట్లతో ట్రామా సెంటర్, క్యాథ్‌ల్యాబ్‌లను ఏర్పాటుచేయనున్నట్లు ఎంపీ వెల్లడించారు. క్యాథ్‌ల్యాబ్‌కు ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ. 1.20 కోట్లు మంజూరుచేసినట్లు తెలిపారు. ఆర్ఎంసీలో చదువుకొని దేశ విదేశాల్లో వైద్య నిపుణులుగా పనిచేస్తున్న వైద్యుల సహాయంతో మాతా, శిశు సంరక్షణ యూనిట్ పూర్తికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాకినాడకు 50 పడకల పూర్తిస్థాయి ఆయుర్వేద ఆసుపత్రి మంజూరైందని.. ఇప్పటికే కేంద్రం రూ.8 కోట్ల నిధులను విడుదల చేసినట్లు వెల్లడించారు. గ్రామాల్లో వెల్‌నెస్ సెంటర్లు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాయని.. 24 గంటల పాటు అక్కడ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఎంపీ పేర్కొన్నారు. సమావేశంలో సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ ఇంజనీరింగ్ అధికారులు పి.కనకరాజు, కె.కృష్ణకిశోర్, బిఎస్ నాయక్, డి.లక్ష్మయ్య, సీహెచ్ రామరాజు, ప్రాజెక్టు మేనేజర్ దీపక్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన కాంటాక్ట్ పారిశుధ్య కార్మికుల కుటుంబంలో ఒకరికి పని కల్పించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** చనిపోయిన కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల కుటుంబంలో ఒకరికి పని కల్పించాలని కోరుతూ వారి సమస్యలు పరిష్కారం చేయాలని.మంగళవారం పార్వతీపురం మున్సిపల్ ఆఫీస్ ముందు పారిశుధ్య కార్మికులు మున్సిపల్ వర్కర్స్ %ఉ% ఎంప్లాయిస్ యూనియన్ పార్వతీపురం అధ్యక్ష,కార్యదర్శులు సిహెచ్ సింహాచలం,యన్ మల్లేసు సిఐటియు అధ్యక్షులు గొర్లి వెంకటరమణ ఆద్వర్యంలో నిరసన తెలిపి అనంతరం రెవెన్యూ ఆఫీసర్ బి. కూలేదు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ!ఎన్నో సంవత్సరముల నుండి పార్వతీపురం పురపాలక సంఘ కార్యాలయంలో కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులుగా పనిచేయుచున్న కార్మికులు కరోనా కష్ట కాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించి ప్రభుత్వానికి మునిసిపాలిటీకి మంచి పేరు గుర్తింపు తీసుకొచ్చారని అలాంటి కార్మికులకు అవార్డులు రివార్డులు ఇవ్వకపోయినా వారి తాత్కాలిక,శాశ్వత సమస్యలు పరిష్కరించాలని అలా చేయకుండా ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని అన్నారు. పార్వతీపురం పురపాలక సంఘంలో పారిశుధ్య కార్మికులుగా (1)మంగళగిరి పోలారావు, (2)మామిడి మజ్జి,(3)అంతర్ పల్లి గౌరిరాజు,(4)మంగళగిరి మధు అనే నలుగురు చనిపోయారని నేటి వరకు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వలేదని అన్నారు.జీవో నెంబర్ 25 ప్రకారం లి(1) చనిపోయిన కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ప్రకటించిందని దీనిని వెంటనే అమలు చేయాలని (2) ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని (3) ఆప్కాస్ విధానం రద్దు చేయాలని (4) కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బంగారు రవి ఎం శివ,ఎన్ నిర్మల,వరదరాజు గంగయ్యలు,శ్రీనివాసరావు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రైతుల ధాన్యం కొనుగోళ్ళలో మిల్లర్ల యొక్క దోపిడీ గురవుతున్నారని ఫలితంగా రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని దళారుల పాలు కాకుండా రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తెలిపారు. అధికారులు సకాలంలో స్పందించి ప్రభుత్వం ప్రకటించిన మద్ద ధరను రైతుకు అందేటట్లు చూడాలని కోరుతూ ఈనెల 7వ తేదీన సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పార్వతీపురం కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నా కార్యక్రమం జయప్రధం చేయాలని సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. ఈరోజు కురుపాం, జయ్యమ్మ వలస మండలాలో పలు గ్రామాలలో రైతులతో మాట్లాడి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ధాన్యం రంగు మారాయని, ముక్క అవుతుందన్న పేరు చెప్పి రైతును దోచుకుంటున్నారని అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని దీనివల్ల సుమారు రూ.200 కోట్ల రూపాయలు జిల్లాలో ధాన్యం రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతుకు అందాలని కోరుతూ మరియు ఈ క్రింది డిమాండ్స్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు .

1.ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేయాలి.

2.కేరళ రాష్ట్ర ప్రభుత్వం వలే ధాన్యానికి క్వింటాకు రూ2800 /- చెల్లించాలి3.ప్రకృతి వైపరీత్యాలు వల్ల నష్టపోయిన జీడి,మొక్కజొన్న, ప్రతి పంటలకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైతులకపరిహారం ఇచ్చే ఆదుకోవాలి. 4.లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ రైతులకు కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలనువెంటనే చెల్లించాలి ఫ్యాక్టరీని తెరిపించాలి5.ధాన్యం,వాణిజ్య పంటలునిల్వవుంచుటకు శీతల,గెడ్డంగులను ఏర్పాటు చేసారు. 6.పాలకొండ, పార్వతీపురం ప్రాంతంలో ఉన్న ఏనుగులగుంపుల వల్ల నష్టపోయినపంటలకు,మూగజీవాలకు పరిహారం వెంటనే చెల్లించాలని కోరుతూ జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నాం. కార్యక్రమంలో కిచ్చాడ,కురుపాం పూతిక వలస, ఉదయపురం, పల్లం బారిడి మరియు కన్నపుదరవలస,రామి నాయుడు వలస,పెదమెరింగి తదితర గ్రామాలు లో విస్తృత ప్రచారం చేసాం గిరిజన సంఘం నాయకులు కొండేటి లింగరాజు,గరుగుబిల్లి సూరయ్య, ఓలేటి దుర్గాప్రసాద్, గవర నాగభూషణ,గొర్ల శంకర్రావు,ఓలక మధుసూదనరావు,కుబ్బిరిక గుంపు స్వామి,తోయక పోలేరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం విజయవంతం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని స్టీల్ ప్లాంట్లో ఘనంగా నిర్వహించారు. కణితి తెలుగుతల్లి జంక్షన్ వద్ద తెలుగుతల్లి విగ్రహానికి ఉక్కు డీజీఎం (టౌన్ అడ్మిన్) వి జయ భాస్కర్, ఉక్కు కార్మిక సంఘ నాయకులు పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం వలన సాధించుకున్న ఆంధ్రరాష్ట్రం నేడు అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కెఎస్ఎన్. రావు, నీరుకొండ రామచం ద్రరావు, తాడన్న, ఎంఎస్ఆర్.ప్రసాద్, సీతారామ రాజు, ఎంఎస్. రావు, గంగవరం గోపి, అధికారులు మంత్రి నరసింహామూర్తి, బోయ్, శివకుమార్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| పంచాంగం | బుధవారం 2-11-2022<br>శుభకృత్ నామ సంవత్సరము<br>దక్షిణాయణం శరదృతువు<br>కార్తీక మాసం |
| తిథి | : నవమి రా. 09.11 |
| నక్షత్రం | : ధనిష్ట రా. 01.43 |
| వర్జ్యం | : ఉ. 06.43 ల 08.15 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## రాజమండ్రి జైలుకు జయలక్ష్మి కోపరేటివ్ బ్యాంక్ నిందితుల తరలింపు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సుమారు రూ.550కోట్ల రూపాయలు స్కామ్ లో నిందితులను మంగళవారం కాకినాడ సబ్ జైలు నుండి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించారు. జయలక్ష్మి కోపరేటివ్ బ్యాంక్ తన ఖాతాదారుల నుండి కోట్ల రూపాయలు వసూలు చేసి బోర్డు తిప్పేసిన సంగతి తెలిసిందే.బ్యాంక్ చైర్మన్ గా రాయవరపు విశాలాక్షి, ఎండీ గా ఆమె భర్త రాయవరపు సీతారామాంజనేయులు, డైరెక్టర్‌గా కుమారుడు జయదేవ్ మణి వ్యవహరిస్తూ ఈకేసులో ఏ1,ఏ2,ఏ4 గా ఉన్నారు. బ్యాంకు నిధులను ఎటువంటి గ్యారంటీలులేకుండా ఇష్టానుసారంగా తరలించారు. బాధితులు చాలా కాలం ఆందోళనలు చేశారు..సహకార అధికారులు విచారణ జరిపి వాస్తవాలను గుర్తించి కేసును సీఐడీ కి అప్పగించారు. మూడు రోజుల క్రితం వీరిని అరెస్ట్ చేయగా కాకినాడ సబ్ జైలుకు, మంగళవారం రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అచ్చెన్నాయుడుకి మమ్మల్ని ప్రశ్నించే అర్హత లేదు: స్పీకర్ తమ్మినేని



**శ్రీకాకుళం:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు మమ్మల్ని ప్రశ్నించే అర్హత లేదని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు.

శ్రీకాకుళం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు మమ్మల్ని ప్రశ్నించే అర్హత లేదని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ మెడికల్ కుంభకోణంలో ఎందుకు జైలుకు వెళ్ళారో అచ్చెన్న చెప్పాలన్నారు. ఎవడబ్బ జాగీరని జూ పార్క్ నుంచి ఋషికొండ వరకు కారు చవకగా భూములు ఇచ్చేసారని ప్రశ్నించారు. అవినీతి పేరుతో జైలుకు వెళ్ళినవారు ఉత్తరాంధ్ర అభివృద్ధిపై మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని, ఉత్తరాంధ్రకు తాము ఏమి చేశామో.. చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు ఏం చేశారో.. చర్చకు వస్తారా? అంటూ సవాల్.

## అతి వైభవంగా అయ్యప్ప స్వామి అంబలం పూజ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సీనియర్ జర్నలిస్ట్ పివి సీతారాం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అయ్యప్ప స్వామి అంబలం పూజ అతి వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు అంబలంపూజకు హాజరై అయ్యప్ప స్వామిని స్తుతిస్తూ ఆలపించిన గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ పూలతో అందంగా అందంగా అలంకరించిన అయ్యప్ప స్వామి అంబలం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. తెలుగుదేశం మాజీ శాసన సభ్యుడు పీలా గోవింద సత్యనారాయణ అంబలం పూజకు హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు సమర్పించారు. గురుస్వాములు కాండ్రేగుల రాందాస్ బాబ్జి, మల్ల నర్సింగరావు, మల్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ భారీ అంబలం పూజను తిలకించి స్వామివారికి పూజలు సమర్పించారు


విశాఖ సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345

# విశాఖ సమాచారమ్

బుధవారం 2-11-2022


## ధ్యానం

ముగ్గురు మహిళలు కచేరీకి ఆలస్యంగా వచ్చారు. అప్పటికే అక్కడ ఉన్న ఒక స్నేహితుడిని ప్రతీ ఒక్కరూ కలవవలసి ఉంది.

కచేరీ జరుగుతున్న హాల్ లో సెల్ ఫోన్ సిగ్నల్ లేదు. వారు వచ్చేసరికి, ప్రదర్శన అప్పటికే మొదలైపోయి, మంచి ఉత్సాహంతో ఉంది. కాబట్టి, హాల్ లోపల ఉన్న తమ స్నేహితురాడు ఎక్కడ ఉన్నాడో వారిలో ఎవరికీ తెలియదు. ఆ ముగ్గురిలో ప్రతీ ఒక్కరూ ఏం చేయాలో, ఎలా ముందుకెళ్లాలో వారికి వారే నిర్ణయించుకోవాలి.

మొదటి మహిళ - లోపల ఉన్న అంతమంది జనాలను చూసిన తర్వాత - తన స్నేహితుడిని కనుగొనడానికి ఆ జనాల మధ్యలోంచి, వాళ్లని దాటుకుంటూ వెళ్లడం కష్టమని భావించింది. అదీకాకుండా ఆమె నేరుగా ఆఫీస్ నుండి రావడంతో, తాను కూడా కొంత విశ్రాంతిగా కూర్చుందామనుకొని, తలుపు దగ్గర సౌకర్యవంతంగా ఉన్న ఒక సీటును చూసుకొని, తన చుట్టూ ఉన్న వ్యక్తులతో సంభాషిస్తూ, వేదికపై జరుగుతున్న ప్రదర్శనను ఆస్వాదిస్తూ కూర్చుంది.

కార్యక్రమం ముగిసిన తర్వాత, వెంటనే లేచి, ఇంటికి వెళ్ళిపోయి, నిద్రపోయే ముందు ఆమె తన స్నేహితుడిని కాల్ చేసి, త్వరలో మళ్లీ కలుసుకోవడానికి ప్రయత్నం చేద్దామని సందేశం పంపుతుంది.

రెండవ మహిళ లోపలికి వెళ్లి, ఆమె ప్రదర్శనను చూడకూడదనుకుంటుంది, కానీ ఆమె స్నేహితుడిని వెతకడానికి ప్రయత్నిస్తున్నప్పుడు సంగీతాన్ని వింటూ ఆస్వాదిస్తుంది. సంగీతానికి స్పందిస్తూ, ఆస్వాదిస్తూ, కొన్నిసార్లు ఆ రాగానికి డ్యాన్స్ చేస్తూ, ఆమె తన స్నేహితుడి కోసం వెతకడానికి జనాలలోకి చొచ్చుకుపోతుంది. ఆమె కదలికలను సంగీతమే నడిపిస్తున్నట్లుగా అనిపిస్తుంది.

అయితే, అప్పుడప్పుడు, సంగీతపు ప్రభావం ఎలావుందంటే ఆమె డ్యాన్స్ లో చిక్కుకుపోతుంది. లేదా తనకు తెలిసిన వారిని పలకరిస్తుంది, లేదా కొత్త వ్యక్తిని కలుసుకుని వేరేధ్యాసలో పడిపోయి, - గుండ్రంగా తిరుగుతూ, ఊగుతూ, నాట్యం చేస్తూ ముందుకు సాగకుండా ఒకే చోట ఎక్కువ సేపు ఉండిపోతుంది.

ప్రదర్శన ముగిసిన తర్వాత అందరూ వెళ్లిపోవడం ప్రారంభించినప్పుడు, ఆమె వారిని అనుసరించింది. బయటకు వెళుతున్నప్పుడు, ఈ సంగీత సాయంత్రాన్ని తాను పూర్తిగా ఆస్వాదించినట్లు, చాలా ఆనందించినట్లుగా ఆమె తృప్తి చెందుతుంది. తన మనస్సు, శరీరం రెండూ ఉత్సాహంతో సజీవమైనట్లుగా ఆమెకు అనిపిస్తుంది - మనస్సు ఉత్సాహపూరితంగా, తాజాగా అనిపిస్తుంది. శరీరం అలసిపోయినప్పటికీ చురుకుగా ఉన్నట్లుగా ఉంది. ఆమె తన స్నేహితుడిని కనుగొనలేకపోయినప్పటికీ, తాను ఇక్కడకొచ్చిన ప్రయత్నం వృధా అవలేదని నిర్ణయించుకుంది, ప్రదర్శన యొక్క ఈ అనుభవం ఆమెకు విలువైనదిగా అనిపించింది.

ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత, మరొక రోజు ఎప్పుడైనా ఇలాంటి మరొక సంగీత కచేరీలో కలవవచ్చని ఆమె తన స్నేహితుడికి ఫోన్ చేసి చెప్తుంది. కానీ ఇలా అనేక సార్లు కలవాలని అనుకున్న తర్వాత కూడా, ప్రతిసారీ ఇలాంటి కచేరీలలో అదే అనుభవం కలుగుతూండడంతో ఆమె తన స్నేహితుడిని కలుసుకోలేకపోతుంది. ఎందుకంటే తను తన స్నేహితుడిని కనుక్కోలేకపోయినా ఆ సభలలో తనంతట తానుగా ఆనందంగా గడిపే అవకాశం ఉంటుందని ఆమెకు తెలుసు. కానీ చివరికి, మళ్ళీ మళ్ళీ అదే అనుభవంతో విసిగిపోయి, ఆమె కచేరీలకు వెళ్లడం పూర్తిగా మానేసింది.

అయితే మూడవ స్త్రీ లోపలికి వెళ్లి వెంటనే ఆమె స్నేహితుడిని వెతకడానికి ప్రయత్నిస్తుంది. వేదికపై జరుగుతున్న కచేరి బావున్నప్పటికీ , ఆ సంగీతం తన హృదయాన్ని తాకినప్పటికీ, ఆ సాయంత్రం తనకున్న లక్ష్యం ఒక్కటే అని ఆమెకు తెలుసు. అందువల్ల ఆమె అన్నిటినీ విస్మరిస్తుంది: అంటే ఆ సాయంత్రం తన స్నేహితుడితో సమయం గడపడమే ఆమెకున్న ముఖ్య ఉద్దేశ్యం. ఆ సంగీతం, ఆ సమయం రెండూ కూడా మరింత గొప్పదైన వారి స్నేహాన్ని మెరుగుపరచడానికి, ఒకరితోఒకరు కలిసి గడిపిన సమయాన్ని మరింత గుర్తుండిపోయేలా చేయడానికి ఒక అవకాశం మాత్రమే.

అందువల్ల, ఆమె నిర్భయంగా చాలాసార్లు ఆ జనాలను దాటుతుంది, తన స్నేహితుని కోసం వెతకడానికి తన వంతు ప్రయత్నం చేస్తుంది. కానీ కచేరీ ముగిసే వరకు కూడా ఆమె తన స్నేహితుడిని కనుగొనలేకపోయింది. కానీ ఆమె ఆశ కోల్పోలేదు. వెళ్లిపోయే ముందు అతనిని కలవవచ్చన్న ఆశతో ఆమె తలుపు దగ్గర ఓపికగా వేచి ఉంది. హాల్ అంతా ఖాళీ అయిన తర్వాత కూడా అతను లోపల కనిపించకపోతే, బయటికి వచ్చి అతన్ని పిలవవచ్చని ఆమె ఆశించింది.

బహుశా, అప్పుడు, ఇద్దరూ కలిసి సంగీత కచేరీని ఆస్వాదించే బదులు, వారు కలిసి డిన్నర్ కి వెళ్ళచ్చు, లేదా ఎక్కడైనా కూర్చుని కబుర్లు చెప్పుకోవచ్చు, లేదా మరేదైనా కలిసి చేయవచ్చు .... వారిద్దరూ కలసి కొంత సమయం గడపటం చాలా ముఖ్యం.

తనను దాటుకుంటూ నడుస్తున్న ప్రతి ఒక్కరి ముఖాల్లోకి చూస్తూ అతని కోసం వెతకడంపై దృష్టి పెట్టిన్నప్పుడు, ఆమె తన భుజంపై చేయి పడడంతో వెనక్కి తిరుగుతుంది. అక్కడ తన స్నేహితుడు చిరునవ్వుతో నిల్చుని ఉండడం ఆమె చూసింది. ఆమె ఎలా అయితే అతని కోసం వెతుకున్నదో అతను కూడా అదే శ్రద్ధతో ఆమె కోసం వెతుకుతున్నాడు.

ఇదే ధ్యానం అంటే. కచేరీ హాలు మన మనసు. గుంపులోని వ్యక్తులు మన ఆలోచనలు. సంగీత కచేరి మన ఆధ్యాత్మిక అనుభవాలు. మనం వెతుకుతున్న స్నేహితుడు, మనలోని మార్గదర్శి, మనలో ఉన్న దైవత్వం.

## ఆంధ్ర ఛత్తీస్ఘడ్ సరిహద్దుల్లో ఎదురు కాల్పులు 2 మావోయిస్టులు మృతి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర చత్తీస్గడ్ సరిహద్దుల్లో మావోయిస్టులకి పోలీసులు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి ఆంధ్ర చతిస్గడ్ సరిహద్దుల్లో ఉన్న కంకేర్ జిల్లా పరిధిలోని సిక్సోడ్ ప్రాంతంలోని మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో, 30.10. కంకేర్ మరియు 81వ కార్ప్స్, బిఎస్ఎఫ్ ల సంయుక్త బృందాన్ని కడ్మే, కద్రి, నవ్గెల్, అల్కన్నార్ గ్రామానికి పంపారు.

పోలీస్ స్టేషన్ సిక్సోడ్ నుండి దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో కడ్మే జంగిల్లోని పశ్చిమ గ్రామ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు పోలీసు పార్టీపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఆత్మరక్షణ కోసం మావోయిస్టులపై పోలీసు పార్టీ కాల్పులు జరపగా, మావోయిస్టులు కాల్పులు జరుపుతూ అటవీ ప్రాంతంలోకి పారిపోయారు. కాల్పులు ముగియడంతో సంఘటన స్థలాన్ని గాలించగా ఇద్దరు పురుష మావోయిస్టు మృతదేహాలతో పాటు పెద్ద మొత్తంలో మావోయిస్టు ఆయుధాలు-మందుగుండు సామగ్రి,పేలుడు పదార్థాలు మరియు క్యాంపింగ్ సామగ్రిని సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు.

చనిపోయిన మావోయిస్టులు డివిసి దర్శన్ పెద్దా, పార్తాపూర్ ఏరియా కమిటీ కార్యదర్శి మరియు నార్త్ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యుడు, నార్త్ బ్యూరో యాక్షన్ టీమ్ కమాండర్ జగేష్ సలాం గా గుర్తించారు. మృతి చెందిన మావోయిస్టులపై ప్రభుత్వం 08-08 లక్షల రివార్డు ప్రకటించింది. వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లలో హత్య, దోపిడీ, దహనం వంటి అనేక తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. గతంలో మెటాబొడ్లి మైన్స్లో వాహనాలను తగులబెట్టడం, చార్గావ్ గ్రామంలో ఒక గ్రామస్థుడిని కాల్చిచంపిన ఘటనలో కూడా చనిపోయిన మావోయిస్టుల ప్రమేయం ఉన్నట్లు నిర్ధారిస్తున్నారు.

## జగనన్న ఇల్లు శంకుస్థాపన చేసిన అరకు ఎంపీ



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం శరభన్న పాలెం గ్రామంలో లబ్ధిదారులకు కేటాయించిన స్థలంలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహ నిర్మాణానికి స్థానిక పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మితో కలిసి పునాదిరాయివేసి శంకుస్థాపన చేసిన అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి అలాగే 11మండలాలలో కుడా జగన్ అన్న ఇచ్చిన ఇళ్లకు కూడా ఇదే మాదిరిగా శంకుస్థాపన చేసి ఇళ్లు కట్టించి లబ్ధిదారులకు ఇచ్చే విధంగా చర్యలూ తీసుకోవాలి అని అరకు ఎంపీ మాధవి కోరారు.

## తోటగరువు జెడ్పీ హైస్కూల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆకస్మిక తనిఖీలు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలోని తోటగరువు జిల్లా పరిషత్ హైస్కూల్లో జెడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం భోజనం వంటశాలను పరిశీలించి సిబ్బందికి సూచన చేశారు. అనంతరం నాడు - నేడు లో భాగంగా పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఉద్దేశించి జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడినటువంటి విద్యను అందించినప్పుడే ఉత్తమ పౌరులుగా ఈ సమాజానికి పరిచయమవుతారని సూచించారు. ఉపాధ్యాయులు తమ పని తాము చూసుకుంటూ విద్యార్థులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని, విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే గౌరవ ముఖ్యమంత్రి వరులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయం నెరవేరుతుందని చెప్పారు. ఒకప్పుడు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు కూడా సరైన సదుపాయాలు లేని పరిస్థితి అని, నేడు ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరికీ సకల సదుపాయాలతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడులను తీర్చి దిగినటువంటి ఘనత గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి దని ఆమె తెలిపారు. ప్రభుత్వం అత్యధికంగా విద్యా, వైద్యంపైనే ఖర్చు చేస్తుందని ఉపాధ్యాయులంతా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేసేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.

## ఫార్మసిటీలో కార్మిక చట్టాలు అమలు చేయాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఫార్మసిటీలో కార్మిక చట్టాలను అమలు చేయాలని, వలస కార్మికుల సంక్షేమ ఈఎస్ఐ పి ఎఫ్ భద్రతా ప్రమాణాలు వంటి అంశాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ సోమవారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ హరీష్ కు ఫిర్యాదు చేశారు. ఫార్మా సిటీలో కార్మికులను షెడ్లలో పెట్టి ఏ విధమైన విద్యుత్తు మంచినీరు వంటి సౌకర్యాలు కూడా లేకుండా బందీలుగా వలస కార్మికులు జీవిస్తున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో వలస కార్మికులు సౌకర్యాలు లేక పరిశ్రమల వద్దనే రేకుల షెడ్లో ఉండడం వలన అచ్యుతాపురం ఎస్ సి జెడ్ లో ఒక మహిళా కార్మికరాలపై అత్యాచారం, హత్య చేశారని గుర్తు చేశారు మరోవైపు కార్మికులకు చట్ట ప్రకారంగా రావలసిన వేతనాలు ఇవ్వకుండా అతి తక్కువ వేతనాలతో పనిచేయించు కుంటున్నారని వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయడం లేదని గని శెట్టి అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు కార్మిక సంక్షేమ బోర్డుకు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## సమరసత సేవా ఫౌండేషన్ మండల సమావేశం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడ రామాలయంలో మంగళవారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సహకన్వీనర్ చదరం బాబురావు పాల్గొని ప్రతి గ్రామంలో దార్మిక జట్టు ఏర్పాటు దేవాలయం కేంద్రంగా వారం వారం భజన నెలకొకసారి సామూహిక హారతి పౌర్ణమి రోజు వచ్చే ధనుర్మాసములో నెల రోజులు మేలుకొలుపు కార్యక్రమం ప్రతి గ్రామంలో ఇప్పటినుంచి గ్రామ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి మేలుకొలుపు కార్యక్రమం గురించి వివరించి కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి గ్రామం దేవాలయ కేంద్రంగా కార్తీక పౌర్ణమి చేయడం, పౌర్ణమి రోజున చంద్రుడు లో అమోఘమైన శక్తి ఉండటం వలన అటువంటి శక్తి చంద్రకాంతి వల్ల ఆ పాలలోకి వస్తుంది కాబట్టి అటువంటి పాలు వెన్నెల్లో మరగపెట్టి మరిగిన పాలు ప్రతి ఒక్కరు తాగడం వల్ల కొన్ని అనారోగ్యాలు తొలగి మనిషి శక్తివంతం అవుతాడని అన్నారు . మండల కమిటీ సభ్యులంతా రెండు మూడు గ్రామాలు వెళ్లి ఆ గ్రామాల్లో హారతి కార్యక్రమం సామూహిక భజన హారతి దేవాలయం కేంద్రంగా చేయించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు, సహకన్వీనర్ కూర రాజేశ్వరి, రెడ్డి రవణమ్మ, భద్రావతి, మండల కన్వీనర్ వానపల్లి అప్పలరాజు, మండలం సహకన్వీనర్ మళ్లీమడుగుల నాగ పేరు రాజు, గాలిబోయిన సంజీవరావు గ్రామం కన్వీనర్ చిరికు అప్పారావు పరవాడ లోవరాజు భజన గురువు, వడిసిల అప్పలరాజు, బొట్ట అప్పలనాయుడు, సబ్ డివిజన్ ధర్మప్రచారక్ వెన్నల అప్పలనాయుడు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం జంక్షన్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ కీర్తిశేషులు పొట్టి శ్రీరాములుఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవంను నవంబరు 1వ తేదీగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఖరారు చేసింది. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్ గా మారింది. దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి పొట్టి శ్రీరాములు ఆలోచన నిజమైన రోజు అని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూరే సతీష్ కుమార్, కడిమిసెట్టి సింగ్, ధనాల విష్ణుచౌదరి, కొట్నీ రామక్రిష్ణ, కర్రి మల్లేశ్వర రావు,రీసు అప్పలాచారి, బుద్ధ భువనేశ్వరరావు, గుర్రాల వాసు, యండకుర్తి అప్పలరాజు, పెంటకోట వెంకటరమణ, కాంద్రేగుల సత్యనారాయణ, మారిశెట్టి శంకరరావు, మద్దాల శ్రీను, పల్లా శ్రీనివాసరావు, విల్లూరి సత్తిబాబు, మొల్లి రమణతదితరులు పాల్గొన్నారు.

## జీవన విధానాలు, ప్రమాణాలు మెరుగుపరచడంలో వైసిపి ప్రభుత్వం ముందంజలో ఉంటుంది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పైడింపేట రొంగలినాయుడు పాలెం గ్రామాలలో రెండవ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు. రొంగలినాయుడు పాలెం శివారు కల్లలలో ఉన్న ఇల్లాకు మంత్రి వెళ్లి వారికి అందిస్తున్నా సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కల్లలలో పెద్దమనుషుల కోరిక మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. మంత్రి పరిసరాలను పరిశీలించి విద్యుత్ స్తంభాలను పరిశీలించి వాటి మరమ్మతులకు విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఇళ్ల పై వేలాడుతున్న తీగలను సరైన క్రమంలో ఏర్పాటు చేయాలనీ సూచన చేసారు.

గ్రామంలోని ప్రతి ఇంటికి మంచి నీటి అవసరాలను త్వరితగతిన తీర్చేందుకు 67 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గ్రామ పర్యటనలో భాగంగా గ్రామస్థులు సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి జగన్ మోహన్, ఓఎస్డి పోలి నాయుడు, ఎమ్మార్వో, ఎంపీడీఓ, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 82 వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వంలో మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ స్థానిక 82 వ వార్డులోని 14 వ సచివాలయం నర్సింగరావుపేట పాత బర్మా కాలనీలో మంగళవారం పర్యటించారు.మంత్రి అమర్నాథ్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది..ఇంటింటికీ వెళ్లి వారికి మంజూరైన ప్రభుత్వ పథకాలను అందచేశారు..పథకాలు అందని ఒకరిద్దరు మంత్రి అమర్నాథ్ వద్దకు వచ్చి తమ సమస్యను విన్నవించగా వాలంటీర్లను పిలిచి వారికి పథకాలు అందేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పలుచోట్ల మహిళలు అమర్నాథ్ పై పూల వర్షం కురిపించారు. వందలాది మంది కార్యకర్తలు, నాయకులు అమర్నాథ్ వెంట నడిచారు.ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను అమర్నాథ్ లబ్ధిదారులకు అందజేశారు..ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అందజేస్తామని హామీ ఇచ్చారు. జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని ఆయన చెప్పారు..రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో పాటు, ప్రజా సంక్షేమానికి కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేసిన సంగతి తెలిసిందే! పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజలతో మమేకం అయి ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అడుగడుగునా విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, జీవీఎంసీ కమిషనర్ కనకమహాలక్ష్మి , వైకాపా నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు,డాక్టర్ రామ్మూర్తి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, 83వ ఇంచార్జ్ జాజుల రమేష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ,కొణతాల మురళీకృష్ణ, పొలమరశెట్టి మురళీ,పెతకం శెట్టి జగన్మోహన్రావు, దాడి నారాయణరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండా రమేష్ గుప్తా,గున్నయ్య నాయుడు,సకల గోవింద్, ఆళ్ల నాగేశ్వరరావు, కోన ఉమా,ఈతలపాటి శివ , ఎస్ శివ, ఏడువాకుల నారాయణరావు, మున్నూరు శ్రీను, ఉగ్గిన అప్పారావు, కారుకొండ కన్నారావు, ఏ ఎం. నాయుడు, భాష, బుద్ధ రాజు, పద్మ, అరకు పద్మ ,డొంక సత్తిబాబు,గణేష్, జోగిరాజు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**SITUATION VACANT**
Medical representative for 41 yrs old reputed organizagtion at Vizianagaram. Call :8685663763

**DRY FRUITS**
Sri Lalithambika "Nutri Home DRY FRUITS. Badam Rs.680/- Cashew Rs. 680/- Call :7680039666

**REQUIRED**
COOK (Male / Female) for hostel at Vizianagaram. Call :9177734568

**FOR SALE (HOUSE)**
145Sqrd Individual house available at Babametta, Vizianagaram. Call :8500528021

**FOR SALE (SITE)**
150Sqft 24x60 North facing site at Padmavathi nagar, near Sachivalayam, Vizianagaram Call :8500528021

**FOR SALE (HOUSE)**
22x48 North facing Individual house available at Babametta, Vizianagaram. Call :8500528021

**Flat For sale:**
BS Layout, Seethammadhara, Near Port stadium East gate."Only 3 floors. Each floor 2 flats only. Over twenty years old. UDS.50.37 sq yds."Lift facility with two scooters parking. Rs. 55 lakhs contact: Sastry 9848197197

**Flat For sale**
Babametta 2000 sft south faceing 1 fllor trible bed room aviable if u want pls call me my contact no 8500528021

**Flat For sale**
VUDA PLOT SALE AT PM PALEM VIZAG""Location : Siddartha Nagar layout"Pm palem to Baba college Road."Pm.palem Last Busstand near."North Facing"160 Sayds "Sayd @50000/ slite rate Negotiable.."Ready for construction " Contact"MN Real Estate"9441114657

**Flat For sale**
1360 sq feet . Sai ratana highest.3bhk celling.. cobordes.. 1st floor.101.. Beside MH school.vizianagram.

**Flat For sale**
85 cents"Per cent 3 lakhs"East facing "Sangivalasa,tagar apuvallasa" Contact No: 8500528021

**Flat For sale**
Site for sale at roluguntla 30 acres with cachew trees (7 lakhs income this year) and coconut trees with farm house "Rs.35lakhs per acre

**Flat For sale**
Babametta individual house 130 sqrd west faceing if u want pls call me my contact no 8500528021

**Flat For sale**
Padmavathi nagar 200 sqrd east faceing if u want pls call me my contact no 8500528021

**Flat For sale**
Prakruti Realesate YSR nagar.vuda bit South facing 36×45-180sqd just 9500

**Flat For sale**
Phool bag area 40×60. 267 sqd West facing .only 16500 any interest call me now 8500528021


# ఘనంగా రాష్ట్రావతరణ దినోత్సవం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** దేశ ప్రజలందరూ అమరజీవి పొట్టి శ్రీరాములకు కృతజ్ఞులై ఉండాలని, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం కారణమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జెండా వందనం చేసి అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పులమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు కఠిన నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేశారన్నారు. ఆయన మరనారంతరం కేంద్రప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కమిటివేసి భాష ఆధారంగా దేశంలో కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేశారన్నారు. వారి స్ఫూర్తితో కొత్తగా ఏర్పడిన మన జిల్లా అభివృద్ధికి అధికారులు కష్టపడి పనిచేయాలన్నారు. వెనుకబడిన ఈప్రాంత అభివృద్ధికి ప్రత్యేక జిల్లా ఏర్పాటు జరిగిందని తెలిపారు.

శాసనసభ్యులు అలజంగి జోగారావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలితం గా తెలంగాణా ప్రాంతంతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని, 2014లో పునిర్విభజన జరిగిందని తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ స్ఫూర్తి తోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన వికేంద్రీకరణ కొరకు 26 జిల్లాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంయుక్త కలెక్టర్ ఒ. ఆనంద్, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, పార్వతిపురం ఆర్.డి.ఓ. కె. హేమలత, జిల్లా అధికారులు , కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐక్యతా దినోత్సవ వేడుకలలో రన్ ఫర్ యూనిటీ




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** భారత ఉక్కు మనిషి సర్ధార్ వల్లభ్‌భాయిపటేల్ జయంతిని పురస్కరించుకుని ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) మరియు యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ (యుజిసి)ల ఆదేశానుసారం ఐక్యతా దినోత్సవ వేడుకలలో భాగంగా "రన్ ఫర్ యూనిటీ" పేరుతో జెఎన్‌టియుకె మెయిన్ గేట్ నుండి భానుగుడి జంక్షన్ వరకు మరియు భానుగుడి జంక్షన్ నుండి జెఎన్‌టియుకె మెయిన్ గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ఎన్‌ఎస్‌ఎస్ ఇన్‌ఛార్జి కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ అధ్యక్షత వహించగా యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సర్ధార్ వల్లభ్‌భాయి పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను ప్రతీ ఒక్కరు తెలుసుకుని సమాజ సేవకు పునరంకితులు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు డా.కె.దుర్గాగంగారావు, కె.ఝాన్సీరాణి, బి.లక్ష్మి మానస, కైట్ ఇంజనీరింగ్ కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం.సుబ్రహ్మణ్యం, 250 మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం మహెూన్నతం



**పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మహెూన్నతమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళ వారం సాలూరు పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ భాషా ప్రాతిపదికన రాష్ట్రం ఏర్పాటు కావాలని ఆంధ్రులు దీర్ఘకాలంగా కలలు కన్నారని చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమంతోపాటు ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం ప్రారరంభం అయిందని, 1912లో బాపట్లలో జరిగిన ఆంధ్ర మహా సభలలో పూర్తి స్థాయిలో అంకురార్పణ జరిగిందని చెప్పారు. రాష్ట్ర సాధనలో అనేక మంది మహామహులు పోరాటం చేసారని, చివరగా పొట్టి శ్రీరాములు 58 రోజులపాటు కఠిన నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేశారని ఆయన చెప్పారు. అమరజీవి ప్రాణ త్యాగంతో చివరగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం, అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర సాధనతో దక్కిన ప్రయోజనాలు బలోపేతం చేసుకోవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే రాష్ట్ర అభివృద్ధి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాల కనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల ప్రగతితో అభివృద్ధి పథంలో నిలిపేందుకు సమిష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా జిల్లా ప్రజలను కోరారు.

మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం పురస్కరించి స్థానిక రామారావుపేట సిబియం సెంటరులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద జిల్లా స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, కాకినాడ ఎంపి వంగా గీత, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ విపర్తి వేణుగోపాలరావు, కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జిల్లా ఎస్పి యం.రవీంద్రనాథ్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గార్డ్ ఆఫ్ ఆనర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ మహనీయుడు పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం నిరుపమానమైనదన్నారు. మహాత్మా గాంధీ అనుచరుడిగా గాంధేయ మార్గంలో ఆయన 56 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి అమరులైయ్యారని, ఆయన మరణించిన 3 రోజుల్లోనే అప్పటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ భాషాప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటును ప్రకటించారన్నారు. పొట్టి శ్రీరాములు నిస్వార్థ ఆత్మ త్యాగంతో 1953 అక్టోబరు 1 వ తేదీన కర్నూలు రాజధానిగాను, తదుపరి తెలుగు భాష మాట్లాడే ప్రాంతలను కలిపి 1956 నవంబరు 1వ తేదీ నుండి హైదరాబాదు రాజధానిగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 జూన్ 2 నుండి నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పటైందన్నారు. తెలుగు ప్రజల ఆకాంక్షల కనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని, పరిపాలనను ప్రజలకు మరింత చేరువలోకి తెస్తూ గత ఉగాది నుండి రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర సత్వరాభివృద్ధి సాధనలో ప్రజలందరం సమిష్టిగా భాగస్వాములౌదామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కొరారు.

కాకినాడ ఎంపి వంగా గీత మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం సాధించేందుకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన నిస్వార్థ ప్రాణ త్యాగాన్ని తెలుగు జాతి ఎన్నటికీ మరువదన్నారు. ఆయన ఆశయాలు తెలుగు వారందరికీ సదా స్ఫూర్తిదాయకంగా నిలిచి ముందుకు నడిపిస్తాయన్నారు. రాష్ట్ర విభజన జరిగినా నిరాశ పడనవసరం లేదని, భాషా ప్రయుక్త రాష్ట్రాల్లో రెండు రాష్ట్రాలు ఉన్న ఘనత తెలుగు మాట్లాడే ప్రజలకు మాత్రమే ఉందన్నారు. మహనీయుడు పొట్టి శ్రీరాములు నిరుపమాన త్యాగానికి ప్రతీకగా రాష్ట్ర అవతరణ దినాన్ని నవంబరు-1వ తేదీనే నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయించారన్నారు. అమరజీవి ఆకాంక్షల కనుగుణంగా, జ్యోతిబా ఫూలే, బాబాసాహెబ్ అంబేత్కర్, బాబూ జగ్జీవనరామ్ ఆశయాల బాటలో రాష్ట్రం ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. అందరికీ విద్య, ఆరోగ్యం అందిస్తూ, అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ డిబిటి ద్వారా వారికి నేరుగా అందజేస్తోందన్నారు. సుపరిపాలనా సంస్కరణలతో రాష్ట్రంలో అవిష్కారమౌతున్న నవశకాన్ని ప్రజలు గమనించాలని ఎంపి కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రఖర్ జైన్, అయ్యారక కార్పొరేషన్ చైర్ పర్సన్ ఆవాల రాజేశ్వరి, అడిషనల్ ఎస్పి పి.శ్రీనివాస్, జడ్పి సిఈఓ ఎన్ వివి సత్యన్నారాయణ, కాకినాడ మున్సిపల్ కమీషనర్ కె.రమేష్, కాకినాడ ఆర్డిఓ బి.వెంకటరమణ, డిఎస్పిలు, పలువురు జిల్లా అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఈరోజు ఉదయం పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రంలో గల కలెక్టర్ కార్యాలయంలో శ్రీయుత కలెక్టర్ నిశాంత్ కుమార్ అధ్యక్షతన అధికారికంగా నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు గారు జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో ఇతర అధికారులతో పాటు కలిసి పాల్గొని స్వర్గీయ పొట్టి శ్రీరాములు చిత్రపఠానికి ఘన నివాళులర్పించి ఆయనను స్మరణ చేసుకోవడం జరిగినది. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశమై స్వర్గీయ శ్రీ పొట్టిశ్రీరాములు అమరన నిరాహార దీక్ష ఫలితంగా బాషా ప్రాతిపదికన మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా అవతరించి నేటికీ 69 ఏళ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆయన చూపిన స్ఫూర్తితో నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వికేంద్రీకరణ దిశగా అడుగులు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన పార్వతిపురం మన్యం జిల్లా కూడా అన్ని విధాలుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అని అందుకు ప్రభుత్వం తరుపున పూర్తిస్థాయి సహాయ సహకారాలు ఉంటాయి అని అలానే జిల్లా అధికార యంత్రాంగం అంతా కూడా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తారు అని ఆశిస్తున్నాం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆ మహానుభావుని త్యాగాన్ని ఆనాడు కేంద్ర ప్రభుత్వం గుర్తించి పలు కమిటీలు వేయించి భాషా ప్రాతిపదికన దేశంలో నూతన రాష్ట్రాలను ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఎమ్మెల్యే చెప్పినట్లు మన కొత్త జిల్లా అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పై అధికారులతో పాటు జిల్లా అధికార యంత్రాంగం, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


# జీవో నెంబర్ 52 రద్దు చేస్తూ గవర్నర్ పంపాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతిపురం మన్యం జిల్లా ఆదివాసి భవనము లో ఉత్తరాంధ్ర ఆదివాసి ఐక్య కారణచమిటి విలేకరుల సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కాకి.మధు,మాట్లాడుతూ రేపు జరగబోయే టి ఎ సి కమిటీలో ఆదివాసి ఎమ్మెల్యేలు అంతా ఒక తాటిపై వచ్చి జీవో నెంబర్ 52 రద్దు చేస్తూ గవర్నర్ కు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మి అప్పలరాజు దొర మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం బోయ వాల్మీకి మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ప్రయత్నం చేస్తే ఆదివాసులంతా టిడిపి పార్టీని పాడికట్టి సముద్రంలో పడేసిన విషయం ఈ ప్రభుత్వం గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిస్థితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ.యోగి మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 52 నిర్ణయానికి వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆదివాసులకు అన్యాయం చేస్తూ మీ రాజకీయ లబ్ధి కోసం కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని అంటే యావత్తు ఆదివాసి సంఘాలు ఉద్యమలు చేపడతాం . ఈ విషయంపై మిగతా రాజకీయ పార్టీలు నోరు విప్పకపోవడం ఆదివాసి ప్రజలకు గమనిస్తున్నారని రాబోయే 2024 ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇదే ప్రభుత్వం ఇదే విషయంపై నియమించి సర్వే చేయించిన జెసి శర్మ కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుక్క.సీతారామ గిరిజన సమైక్య ఉత్తరాంధ్ర సహాయక కార్యదర్శి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 52 వెనక్కి తీసుకోకపోతే మన్యం బంధు చేస్తామని అలాగే గ్రామస్థాయిలో ఉద్యమం తీసుకువెళ్లి మరింత ఉద్యమం తీవ్రస్థాయిలో ఉద్యమం తీసుకువెళ్లి ఆదివాసి సమాజానికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిస్థిత్ సహాయక కార్యదర్శి బాబ్జి మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఆదివాసుల అభివృద్ధి అందని ద్రాక్షగా ఉంటే ఈ ప్రభుత్వాలు వారి రాజకీయ లబ్ధి కోసం వారి ఉనికి చాటుకోవడం కోసం కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఆమె ఇవ్వడం చాలా దారుణమని నిజంగా ఈ ప్రభుత్వానికి ఆదివాసుపట్ల ప్రేమ ఉంటే ఆదివాసులు కేంద్రం విడుదల చేసిన కోట్ల నిదులపై కమిషన్ వేసి విచారణకు ఆదేశాలు చెయ్యేసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరిక చంద్రశేఖర్, గిరిజన సమైక్య సంఘం అధ్యక్షులు, పల్ల సురేష్ గిరిజన విద్యార్థి సంఘం, గణేష్, గౌరమ్మ, బాలమ్మ, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.


# గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే పెండెం దొరబాబు

**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** కందరాడ గ్రామంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే పెండెం దొరబాబు చేపట్టారు. ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలయ్యే తీరును, సమస్యలను ప్రజలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని కొన్ని గ్రామాల్లో డ్రైనేజీ సమస్య ఉందని త్వరలోనే సమస్య పరిష్కారమయ్యే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ కన్నబత్తుల కామేశ్వరరావు, కుక్కుటేశ్వర దేవస్థాన చైర్మన్ ఆగంటి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ స్టార్టప్స్ ఉద్యోగాల నియామకాల్లో కోతలు



**న్యూఢిల్లీ:** భారతీయ స్టార్టప్ల ఉద్యోగాల నియామకాల్లో కోత విధించాయి. ఈ కోతలు ఉద్యోగుల పాలిట శాపంగా మారాయి. శాశ్వత ఉద్యోగుల నియామకాలు గత 12 నెలల్లో గణనీయంగా 61 శాతం తగ్గాయని ఒక కొత్త నివేదిక వెల్లడించింది. రోజర్ పే వ్యాపార బ్యాంకింగ్ ప్లాట్ఫారమ్ నివేదిక ప్రకారం.. చీఫ్ ఎక్స్పీరియన్స్ ఆఫీసర్ (సీఎక్స్ఓ) నియామకాలు అక్టోబర్ 2021 నుండి ఏకంగా 93 శాతం తగ్గిందని నిరూపించింది. మాంద్యం మబ్బులకు మారుతున్న పరిణామాలతో గత 12 నెలల్లో నియామక విధానాలలో భారీ మార్పులకు దారితీసింది. తక్కువ నియామకాలు ఉన్నప్పటికీ ఇప్పటికే ఉన్న ఫుల్టైమ్ ఉద్యోగులకు ఖర్చు చేసిన మొత్తం జీతం 64.7 శాతం పెరిగింది. అయితే ఈ పెరుగుతున్న జీతాలు ఉన్న మెరుగైన ఉద్యోగుల మధ్య సమానంగా పంపిణీ చేయబడడం లేదని తేలింది. ముఖ్యంగా ఉన్నత వేతన శ్రేణిలో మార్పులు లేవని నివేదిక పేర్కొంది.

"భారత స్టార్టప్ ఎకోసిస్టమ్ గత కొన్ని నెలలుగా ఎదురుగాలిని ఎదుర్కొంటోంది. అయితే అవి అటువంటి డైనమిక్ వాతావరణానికి తగ్గట్టుగా.. అనుకూలించేవిగా లేవు. స్టార్టప్లు బలమైన టీంలను రూపొందించడం ద్వారా తమ వర్క్ఫోర్స్ తగ్గించుకుంటున్నాయని డేటా సూచిస్తుందని నివేదికలో తేలింది. అనేక స్టార్టప్లు ఈ కాలంలో నిధుల లభ్యత కష్టంగా మారడంతో చాలా వరకు తమ నియామకాలను తగ్గించుకుంటున్నాయి."డిపార్ట్మెంట్లలో నియామకాలు తగ్గినప్పటికీ సాంకేతికతలో నియామకాలు తక్కువ ప్రభావం చూపుతున్నట్లు కనిపిస్తోంది. సాంకేతికత సంబంధిత ఉద్యోగాలు మొత్తం శ్రామికశక్తికి వారి సహకారాన్ని 4 శాతం మేర స్వల్పంగా పెంచగలిగాయి. అయితే సాధారణంగా నియామకాల ధోరణి మందగిస్తోంది" అని నివేదిక తేల్చింది.పర్మినెంట్ ఉద్యోగుల నియామకం తగ్గిపోయినప్పటికీ స్టార్టప్ల కోసం తాత్కాలిక ఉద్యోగులను (గిగ్ వర్కర్స్) తీసుకుంటూ సాలరీలు తక్కువ ఇస్తూ తమ పనిని చేసుకుంటున్నాయి. అక్టోబర్ 2021 నుంచి గిగ్ వర్కర్లకు చెల్లింపులు 153 శాతం వృద్ధిని సాధించాయి. సెమీ-గిగ్ వర్క్ఫోర్స్ మోడల్కి మారిన మొత్తం కంపెనీల సంఖ్య 15 శాతం పెరిగింది.రూ.20000 కంటే తక్కువ వేతనం పొందే సెమీ-స్కిల్డ్ గిగ్ వర్కర్లు స్టార్టప్ల ద్వారా నియమించబడుతున్న గిగ్ వర్కర్ల మొత్తం పూల్కు అత్యధిక సహకారం అందిస్తున్నారు. ఇక కొన్ని మెరుగైన కంపెనీలు గిగ్ వర్కర్స్ కు రూ. 20000-రూ. 40000 మధ్య ఇస్తున్నాయి. "అయితే ఈ కార్మికులు వరుసగా 26 శాతం మరియు 52 శాతం వృద్ధితో నెమ్మదిగా అభివృద్ధి చెందుతున్న విభాగంలో ఉన్నారు. అయినప్పటికీ రూ. 85000 నుండి రూ. 150000 కంటే ఎక్కువ సంపాదించే నైపుణ్యం కలిగిన గిగ్ వర్కర్లు మొత్తం ఈ వ్యవస్థకు అతి తక్కువ సహకారం అందిస్తున్నారు. గత ఏడాదిలో ఈ గిగ్ వర్కర్స్ కేటగిరిలోనే అత్యధిక వృద్ధిని నమోదు చేసింది" అని నివేదిక పేర్కొంది.20 రంగాలకు చెందిన 1000 కంటే ఎక్కువ భారతీయ స్టార్టప్లలో 25000 కంటే ఎక్కువ మంది ఉద్యోగుల డేటాను అక్టోబర్ 2021 నుండి సెప్టెంబర్ 2022 వరకు విశ్లేషించింది. ఈ మేరకు ఇవన్నీ ఉద్యోగులను తగ్గించేసి తాత్కాలిక ఉద్యోగులను తీసుకొని బండి నడిపిస్తున్నట్లు తేలింది.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణ గ్రంథము)



(నిన్నటి తరువాయి)

**చదుర్ధశాధ్యాయము**

వశిష్ఠుడు చెబుతున్నాడు: మిథిలాధీశా! కార్తీక మాసమంతా పూర్వోక్త సర్వధర్మ సంయుతంగా కార్తీక వ్రతాన్ని ఆచరించలేక పోయినప్పటికీ కూడా ఎవరైతే కార్తీక పూర్ణిమ నాడు వృషోత్సర్గం చేస్తారో వారి యొక్క జన్మాంతర పాపాలన్నీ కూడా నశించిపోతాయి.

**వృషోత్సర్గము**

జనక మహీపాలా! ఆవు యొక్క కోడెదూడను - అచ్చుబోసి ఆబోతుగా స్వేచ్ఛగా వదలడాన్నే వృషోత్సర్గము అంటారు. ఈ మానవలోకంలో ఏ ఇతర కర్మాచరణాల వలన కూడా అసాధ్యమైన పుణ్యాన్ని ప్రసాదించే ఈ కార్తీక వ్రతములో భాగముగానే, కార్తీక పుర్ణిమ నాడు పితృదేవతా ప్రీత్యర్థము ఒక కోడె(ఆవు) దూడను అచ్చుబోసి ఆబోతుగా స్వేచ్ఛగా వదలాలి. అలా చేయడం వలన గయల క్షేత్రములో, పితరులకు కోటిసార్లు శ్రాద్ధాన్ని నిర్వహించిన పుణ్యము కలుగుతుంది

**శ్లో ॥ య: కోవా స్మత్కులే జాత: పౌర్ణమాస్యాంతు కార్తీకే**

**ఉత్సృజే ద్వృషభంనీలం తేన తృప్తా వయం త్వితి కాంక్షంతి నృపశార్దూల - పుణ్యలోక స్థితా అపి.....**

'పుణ్యలోకాలలో వున్న పితరులు సైతంతమ కులములో పుట్టిన వాడెవడైనా కార్తీక పౌర్ణమినాడు నల్లని గిత్తను అచ్చుబోసి వదిలినట్లయితే మనకు అమితానందం కలుగుతుంది గదా!' అని చింతిస్తూ వుంటారు రాజా! ధనికుడైనా సరే జీవితంలో ఒక్కసారైనా కార్తీకపౌర్ణమినాడు వృషోత్సర్గమును చేయని వాడు 'అంధతామిస్రము' అనే నరకాన్ని పొందుతారు. గయా శ్రాద్ధము వలన గాని, ప్రతివర్షాబ్దికాల వల్లగాని, తీర్థస్థలాల్లో తర్పణం వల్లగాని ఈ వృషోత్సర్గంతో సమానమైన ఆనందాన్ని పితరులు రొందరనీ, గయాశ్రాద్ధ వృషోత్సర్గాలు రెండూ సమానమేనని పెద్దలు చెప్పినా, వృషోత్సర్గమే ఉత్తమమైనదనీ తెలుసుకో.

**వివిధ దానములు**

ఇక కార్తీక మాసములో పండ్లను - దానము చేసేవాడు దేవర్షా పితౄణాలు మూడింటి నుంచి కూడా విముక్తుడై పోతాడు. దక్షిణాయుతంగా ధాత్రీ(ఉసిరిక) ఫలాన్ని దానమిచ్చేవాడు సార్వభౌముడైతాడు. కార్తీక పౌర్ణమినాడు లింగదానము సమస్త పాపహారకుము. అత్యంత పుణ్యదాయకమే కాక ఈ దానము వలన ఈ జన్మలో అనేక భోగాలను అనుభవించి, మరుజన్మలో చక్రవర్తిత్వాన్ని పొందుతారు.

**నిషిద్ధాహారాలు**

అనంత ఫలదాయకమైన ఈ కార్తీక వ్రతాచరణా సదవకాశము అందరికీ అంత తేలికగా లభ్యము కాదు. అత్యంతోత్కృష్ఠమైన ఈ కార్తీర మాసములో ఇతరుల అన్నమును, పితృశేషమును, తినకూడనివి తినడము, శ్రాద్ధములకు భోక్తగా వెళ్లడము, నువ్వుల దానము పట్టడము అనే అయిదూ మానివేయాలి. ఈ నెలలో సంతాన్నము,శూద్రాన్నము, దేవార్చకాన్నము, అపరిశుద్ధాన్నము, త్యక్తకర్ముని అన్నము, విధవా అన్నము - అనేవి తినకూడదు. కార్తీర పౌర్ణమి, అమావాస్యలలోనూ - పితృదినమునాడు, ఆదివారమునాడు సూర్యచంద్ర గ్రహణ దినాలలోనూ వ్యతీపాతవైదృత్యాది నిషిద్ధ దినాలలోనూ రాత్రి భోజనము నిషిద్ధము. ఈ నెలలో వచ్చే ఏకాదశినాడు రాత్రింబవళ్ళు రెండుపూటలు కూడా భోజనము చేయకూడదు. ఇటు వంటి రోజులలో ఛాయాసక్తము (అనగా తమ నీడ - శరీరపు కొలతకు రెండింతలుగా పడినప్పుడు భుజించుట)ఉత్తమమని మహర్షులు చెప్పారు. పరమ పవిత్రమైన ఈ కార్తీకములో నిషిద్ధ దినాలలో భుజించే వారిపాపాలు అగణితముగా పెరిగిపోతాయి. అందువలన కార్తీకములో తైలాభ్యంగము, పగటి నిద్ర, కంచుపాత్రలో భోజనము, పరాన్న భోజనము గృహస్నానము, నిషిద్ధదినాలలో రాత్రి భోజనము, వేదశాస్త్రనింద - అనే ఈ ఏడింటిని జరుపకూడదు. సమర్థులై వుండీ కూడా - కార్తీకములో నదీ స్నానము చేయకుండా ఇంటి దగ్గరనే వేడి నీటి స్నానమును చేసినట్లయితే అది కల్లుతో చేసిన స్నానానికి సమానవవుతుందని బ్రహ్మశాసనము. సూర్యుడు తులలో వుండగా నదీ స్నానమే అత్యంత ప్రధానము. చేరువలో నదులు లేనప్పుడు మాత్రము చెరువులలోగాని, కాలువలలోగాని, నూతివద్దగానీ - గంగా గోదావర్యాది మహానదులను స్మరించుకుంటూ స్నానం చేయవచ్చును. ఎక్కడ చేసినా ప్రాత:కాలంలోనే స్నానం చేయాలి. అలా చేయని వాళ్ల నరకాన్ని పొంది, అనంతరం చండాలపు జన్మనెత్తుతారు. గంగానదీ స్మరణమును చేసి, స్నానమును చేసి, సూర్యమండల గతుడైన శ్రీహరిని ధ్యానించి, ఆ విష్ణుగాథా పురాణాదులను ఆలకించి - ఇంటికి వెళ్ళాలి, పగలు చేయవలసిన పనులన్నీ ముగించుకుని సాయంకాలం మరలా స్నానము చేసి - ఆచరించి, పూజా స్థానములో పీఠమును వేసి, దాని మీద ఈశ్వరుని ప్రతిష్ఠించి పంచామృత, ఫలోదక, కుశోదకాలతో మహా స్నానమును చేయించి షోడశపచారాలతోనూ పూజించాలి.

**పరమేశ్వర షోడశోపచార పూజకల్పం**

ముందుగా పరమేశ్వరుడైన ఆ పార్వతీపతిని అవాహన చేయాలి. అటు పిదప -

1. ఓం వృషధ్వజాయ నమ: - ధ్యానం సమర్పయామి (పుష్పాక్షతలు), 2. ఓం గౌరీ ప్రియాయ నమ: - పాద్యం సమర్పయామి (నీటిచుక్క), 3. ఓం లోకేశ్వరాయ నమ: - అర్ఘ్యం సమర్పయామి (నీటి చుక్క), 4. ఓం రుద్రాయ నమ: - ఆచమనీయం సమర్పయామి ( నీటి చుక్క), 5. ఓం గంగాధరాయనమ: - స్నానం సమర్పయామి (నీరు విడవాలి లేదా మంత్రము: అపోహిష్ఠామయోభువ: తాన ఊర్జేదథాతన । మహారణాయచక్షసే యేవశ్శితమెరన: తస్యభాజయతే హన: । ఉశతీరవమాతర: తస్మాదరంగమామవో - యస్యక్షయాయ జిన్వథ । అపోజనయథాచన: ॥ (ఈ మంత్రము పఠించుచు) నీటితో అభిషేకించవచ్చును. 6. ఓం ఆశాంబరాయ నమ: - వస్త్రం సమర్పయామి, 7. ఓం జగన్నాథాయ నమ: - ఉపవీతం సమర్పయామి(ఉపవీతం), 8. ఓం కపాలధారిణే నమ: గంధం సమర్పయామి(కుడిచేతి అనామికతో గంధం చిలకరించాలి), 9. ఓం ఈశ్వరాయ నమ: - అక్షతాన్ సమర్పయామి(అక్షతలు), 10. ఓం పూర్ణ గుణాత్మనే నమ: - పుష్పం సమర్పయామి (పువ్వులు), 11. ఓం ధూమ్రాక్షాయ నమ: - ధపమాఘ్రాపయామి (అగరుభత్తి లేదా సాంబ్రాణి ధూపమీయవలెను), 12. ఓం తేజో రూపాయ నమ: - దీపం సమర్పయామి(ఒక వత్తితో ఆవునేతి దీపమును వెలిగించి చూపవలెను), 13. ఓం లోకరక్షాయ నమ: - నైవేద్యం సమర్పయామి (నివేదన ఇవ్వవలెను), " ఓం భూర్భువస్సువ: తత్ సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి - ధియోయోన: ప్రచోదయాత్ అనుకుంటూ ఒక పువ్వుతో - నివేదించు పదార్థముల చుట్టూ నీటిని ప్రోక్షించి - 1. ఓం ప్రాణాయస్వాహా, 2. ఓం అపానాయస్వాహా, 3. ఓం వ్యానాయస్వాహా, 4. ఓం ఉదానాయస్వాహా, 5. ఓం సమానాయస్వాహా, 6. ఓం శ్రీ మహాదేవాయ శివ శివ శివ శంభవే స్వాహా - అంటూ స్వాహా అనినప్పుడల్లా ప్రభువునకు నివేదనము చూపి, ఫలానా పదార్థమును నివేదించాము అనుకుని 'అమృతమస్తు, అమృతోపస్తరణమని - ఋతం సత్యేన పరేషించామి - ఉత్తరాపోసనం సమర్పయామి' అనుకుని పదార్థాల కుడిప్రక్క నీటి చుక్కను వదలవలెను. పిదప - 14. ఓం లోకసాక్షిణే నమ: - తాంబూలాదికం సమర్పయామి)5 తమలపాకులు, 2 పోకచెక్కలు సమర్పించాలి), 15. ఓం భవాయ నమ: - ప్రదిక్షిణం సమర్పయామి(ప్రదక్షిణం), 16. ఓం కపాలినే నమ: - నమస్కారం సమర్పయామి(సాష్టాంగ నమస్కారంచేయాలి).

జనక మహారాజా! పైన చెప్పిన విధముగా షోడశ (16) ఉపచారాలతోనూ గాని, లేదా నెల పొడుగునా ప్రతి రోజూ సహస్ర నామయుతంగా గాని శివపూజ చేసి, పూజ యొక్క చివరలో -

**మంత్రము:- పార్వతీకాంత దేవేశ పద్మజార్చ్యాంఘ్రి పంకజ ।**

**అర్ఘ్యం గృహాణ దైత్యారే దత్తంచేద ముమాపతే ॥**

అనే మంత్రముతో అర్ఘ్యమున ఇవ్వాలి. అనంతరము యధాశక్తి దీపములను సమర్పించి, శక్తివంచన లేకుండా బ్రాహ్మణులకు దానంబును ఇవ్వాలి. ఈ క్రారంగా కార్తీకము నెల్లాళ్లూ కూడా బ్రాహ్మణ సమేతంగా నక్తవ్రతాన్ని ఆచరించేవాడు - వంద వాజపేయాలు, వెయ్యేసి సోమాశ్వమేథాలూ చేసిన ఫలాన్ని పొందుతాడు. కార్తీకమంతా ఈ మాసనక్త వ్రతాచరణ వలన పుణ్యాధిక్యత - పాపనాశనం అవలీలగా ఏర్పడతాయి అనడములో ఎటువంటి సంకోచమూ లేదు. కార్తీక చతుర్దశినాడు పితృప్రీతిగా బ్రాణ్మణులకు భోజనము పెట్టడం వలన వాళ్లయొక్క పితాళ్లందరూ కూడా సంతృప్తులు అవుతారు. కార్తీక శుద్ధ చతుర్దశినాడు ఔరసపుత్రుడు చేసే తిలతర్పణము వలన పితృలోకము సర్వము తృప్తి చెందుతుంది. ఈ చతుర్దశినాడు ఉపవాము వుండి, శివారాధన చేసి, తిలలను దానము చేసిననాడు కైలాసానికి క్షేత్రాధిపతి అవుతాడు. ఈ కార్తీక వ్రతాన్ని ఆచరించిన వాళ్లు తప్పకుండా తమ పాపాలను పోగొట్టుకున్న వాళ్లయి మోక్షగాములౌతారు.

జనక మహారాజా ! కార్తీక పురాణములో ముఖ్యంగా ఈ 14 అధ్యాయాన్ని శ్రద్ధాభక్తులతో చదివినా, ఇనినా కూడా వాళుల సమస్త పాపాలకు ప్రాయశ్చిత్తము చేసుకోవడం ద్వారా కలిగే ఫలితాన్ని పొందుతారు.

**ఏవం శ్రీ స్కాంద పురాణాంతర్గత కార్తీక మహాత్మ్యే త్రయోదశ, చతుర్దశాధ్యాయౌ (పదమూడ-పదునాలుగు అధ్యాయములు)**

**సప్తమ దినము పారాయణము సమాప్తము**

**ఎనిమిదవ రోజుపారాయణము**

వశిష్ఠ ఉవాచ: ఓ జనక నరేంద్రా! కార్తీక మాసములో ఎవరైతే హరి ముందర నాట్యమును చేస్తారో, వాళ్ల శ్రీహరి ముందర నివాసులవుతారు. కార్తీక ద్వాదశి నాడు హరికి దీప మాలార్పణ చేసే వాళ్లు వైకుంఠములో సుఖిస్తారు. కార్తీక మాస శుక్ల పక్ష సాయంకాలాలందు విష్ణువుని అర్పించే వాళ్లు - స్వర్గ నాయకులౌతారు. ఈ నెల రోజులూ నియమముగా విష్ణ్వాలయానికి వెళ్లి, దైవ దర్శనము చేసుకునే వాళ్లు సాలోక్య మోక్షాన్నందుకుంటారు. అలా గుడికి వెళ్లేటప్పుడు వాళ్లు వేసే ఒక్కొక్క అడుగుకూ ఒక్కొక్క అశ్వమేధ యజ్ఞ ఫలాన్ని పొందుతారు. కార్తీకమాసములో అసలు విష్ణుమూర్తి గుడికి వెళ్లని వాళ్లు ఖచ్చితముగా రౌరవ నరకానికో, కలసూత్ర నరకానికో వెళతారు. కార్తీర శుద్ధ ద్వాదశినాడు చేసే ప్రతి సత్కర్మా అక్షయ పుణ్యాన్నీ, ప్రతి దుష్కర్మా అక్షయ పాపాన్ని కలిగించుతాయి. శుక్ల దాదశినాడు విప్రసహితుడై గంథ పుష్పాక్షత దీపధూపాజ్యభక్ష్య నివేదనలతో విష్ణువును పూజించే వారి పుణ్యానికి మితి అనేది లేదు. కార్తీక శుద్ధ ద్వాదశినాడు శివాలయములో గాని, కేశవాలయములో గాని - లక్ష ద్వీపాలను వెలిగించి సమర్పించే వాళ్లు విమానారూఢులై దేవతల చేత పొగడబడుతూ విష్ణులోకాన్ని చేరి సుఖిస్తారు. కార్తీకము నెల్లాళ్లూ దీపమును పెట్టలేని వాళ్లు ద్వాదశీ, చతుర్దశీ, పూర్ణిమ, ఈ మూడు రోజులైనా దీపమును పెట్టాలి. ఆవు నుండి పాలు పితికేందుకు పట్టేటంత సమయమైనా దైవసన్నిధిలో దీపమును వెలిగించిన వాళ్లు పుణ్యాత్ములే అవుతారు. ఇతరులు పెట్టిన దీపాన్ని ప్రకాశింప చేసిన వాళ్ల పాపాలు ఆ దీపాగ్నిలోనే కాలపోతాయి. ఇతరులు ఉంచిన దీపము ఆరిపోయినట్లయితే దానిని పున: వెలిగించేవాడు ఘనమైన పాపాల నుండి తరించి పోతాడు. ఇందుకు ఉదాహరణగా ఒక కథ చెబుతాను విను.

**ఎలుక దివ్య పురుషుడగుట**

సరస్వతీ నదీ తీరంలో అనాది కాలములో పూజా పునస్కారాలు లేక శిథిలమై పోయిన విష్ణ్వాలయము ఒకటుండేది. కార్తీక స్నానార్థమై సరస్వతీ నదికి వచ్చిన ఒక యతి - ఆ గుడిపి చూచి, తన తపోధ్యానాలకు గాను ఆ ఏకాంత ప్రదేశము అనువుగా వుంటుందని భావించి, ఆ గుడిని తుడిచాడు. నీళ్లు చల్లాడు. చేరువ గ్రామానికి వెళ్లి - ప్రత్తి, నూనె, పన్నెండు ప్రమిదలూ తెచ్చి - దీపాలను వెలిగించి 'నారాయణార్పణమస్తు' అనుకుని తనలో తాను ధ్యానమును చేసుకోసాగాడు. ఈ యతి ప్రతి రోజూ ఇలా చేస్తుండగా - కార్తీక శుద్ధ ద్వాదశినాటి రాత్రి, బైట ఎక్కడా ఆహారము దొరకకపోవడం వలన ఆకలితో తన కడుపులోనే ఎలుకలు పరుగెడుతున్న ఒక ఎలుక - ఆ గుడిలోనికి వచ్చి, ఆహారాన్వేషణలో విష్ణు విగ్రహానికి ప్రదక్షిణముగా తిరిగి, మెల్లగా దీపాల దగ్గరకు చేరినది.అప్పటికే ఒక ప్రమిదలో నూనె అయిపోవడం వలన ఆరిపోయిన వత్తి మాత్రమే వుంది. తడిగా వున్న ఆ వత్తి నుంచి వచ్చే నూనె వాసనకు భ్రమసిన ఎలుక, అదేదో ఆహారముగా భావించి - ఆ వత్తిని నోట కరచుకుని ప్రక్కనే వెలుగుతున్న మరో దీపము వద్దకు వెళ్లి పరిశీలించమోయింది. ఆ పరిశీలనలో అప్పటికే నూనెతో బాగా తిసి వున్న - ఆ ఆరిపోయిన వత్తి కొన వెలుగుతున్న వత్తి అగ్ని సంపర్కమై వుండడంలో ఎలుక దానిని వదిలివేసినది. అది ప్రమిదలో పడి - రెండు వత్తులూ చక్కగా వెలగసాగాయి. రాజా! కార్తీక శర్ధ ద్వాదశినాడు విష్ణు సన్నిధిలో ఒక యతీంద్రుడు పెట్టిన దీపము ఆరిపోగా, అదే విధముగా ఎలుక వలన పున: ప్రజ్వలితమై తన పూర్వపుణ్యవశాన, ఆ మూషికము ఆ రాత్రి ఆ గుడిలోనే విగతదేహియై దివ్యమైన పురుష శరీరాన్ని పొందటం జరిగింది.

అప్పుడే ధ్యానములో నుండి లేచిన యతి - ఆ అపూర్వ పురుషుణ్ణి చేసి, ' ఎవరు నువ్వు? ఇక్కడికి ఎందుకొచ్చావు?' అని అడగడంతో - ఆ అద్భుత పురుషుడు - 'ఓ యతీంద్రా! నేనొక ఎలుకను. కేవలం గడ్డిపరకల వంటి ఆహారంతో జీవించేవాడిని, అటువంటి నాకిప్పుడీ దుర్లభమైన మోక్షము ఏ పుణ్యము వలన వచ్చినదో తెలియడం లేదు. పూర్వజన్మలో నేనెవరిని? ఏ పాపము వలన అలా ఎలుకనయ్యాను ? ఏ పుణ్యము వలన ఈ దివ్యదేహమును పొందాను? తపస్సంపన్నుడివైన నువ్వే నన్ను సమాధాన పరచగలవాడివి. దయగలవాడివై వివరించు. నేను నీ శిష్యుణ్ణి' అని అంజలి ఘటించి ప్రార్థించాడు. ఆ యతి తన జ్ఞాన నేత్రముతో సర్వాన్నీ దర్శించి ఇలా చెప్పసాగాడు. తిల సమేతముగా దానిపై నేతితో దీపాన్ని వెలిగించి - విష్ణ్వర్పణము చేసి, పున:గుడిలోకి వెళ్లి పురాణ కాలక్షేపము చేయసాగారు. అంతలోనే వారికి ఛటచ్ఛటారావాలు వినిపించడంతో వెనుదిరిగి స్తంభదీపము వైపు చూశారు. వాళ్లలా చూస్తుండగానే ఆ స్తంభము ఫటఫటరావాలతో నిలువునా పగిలి నేలను పడిపోయింది. అందులో నుంచి ఒక పురుషాకారుడు వెలువడంతో విస్మయచకితులైన ఆ ఋషులు ' ఎవరు నువ్వు? ఇలా స్థాణువుగా ఎందుకు పడి వున్నావు? నీ కథ ఏమిటో చెప్పు' అని అడిగారు. అందుకు ఆ పురుషుడు 'ఓ మునివరేణ్యులారా! నేను గతములో ఒక బ్రాహ్మణుడను అయినా, వేదశాస్త్ర పఠనమునుగాని, హరికథా శ్రవణమును గాని, క్షేత్ర యాత్రాటనలను గాని, చేసి ఎరుగను. అపరిమిత ఐశ్వర్యము వలన బ్రాహ్మణ ధర్మాన్ని వదలి - రాజునై పరిపాలన చేస్తూ దుష్టబుద్ధితో ప్రవర్తించేవాడిని. వేద పండితులు, ఆచారవంతులు, పుణ్యాత్ములు, ఉత్తములూ అయినా బ్రాహ్మణులను నీచాసనాలపై కూర్చో నియోగించి, నేను ఉన్నతాసనముపై కూర్చునే వాడిని. ఎవరికీ దాన ధర్మాలు చేసేవాణ్ణేకాదు. తప్పనిసరైనప్పుడు మాత్రం - 'ఇంతిస్తాను-అంతిస్తాను' అని వాగ్దానం చేసే వాణ్ణే తప్ప, ద్రవ్యాన్ని మాత్రము ఇచ్చే వాడిని కాను. దేవబ్రాహ్మణ ద్రవ్యాలను స్వంతానికై ఖర్చు చేసుకునే వాడిని. తత్ఫలముగా దేహాంతమున నరకగతుడనై, అనంతరము - 52 వేల మార్లు కుక్కగాను, పదివేలసార్లు కాకిగాను, మరో పదివేల పర్యాయాలు తొండగానూ, ఇంకో పదివేలసార్లు విష్ఠాశినైన పురుగుగాను, కోటి జన్మలు చెట్టుగాను గత కోటి జన్మలుగా ఇలా మొద్దువలెనూ పరిణమించి కాలమును గడుపుతున్నాను. ఇంతటి పాపినైన నాకు ఇప్పుడెందుకు విమోచనబు కలిగిందో - ఈ విశేష పురుషాకృతి ఎలా వచ్చినదో సర్వజ్ఞులైన మీరే చెప్పాలి.

ఆ ఉద్భూత పురుషుని వచనాలను విన్న ఋషులు తమలో మాటగా ఇలా అన్నారు - ఈ కార్తీక వ్రతఫలము యదార్థమైనది సుమా! ఇది ప్రత్యక్ష మోక్షదాయకము. మన కళ్ల ముందరే ఈ కొయ్యకు ఉక్తి కలిగినది కదా! అందునా కార్తీక పూర్ణిమనాడు స్తంభదీపమును పెట్టడం సర్వత్రా శుభప్రదము. మనచే పెట్టబడిన దీపము వలన ఈ మొద్దు ముక్తిని పొందినది. మొద్దయినా-మ్రాకైనా సరే కార్తీకములో దైవసన్నిధిని దీపాన్ని వహించడము వలన దామోదరుని దయవల్ల మోక్షమును పొందడం తథ్యము' ఇలా చెప్పుకుంటున్న వారి మాటలను విన్న ఉద్భూత పురుషుడు - 'అయ్యలారా! దేహి ఎవరు? జీవి ఎవరు? జీవుడు దేని చేత ముక్తుడు - దేని చేత బద్ధుడు అవుతున్నాడో, దేనిచేత దేహులకు ఇంద్రియాలు కలుగుతున్నాయో వివర్పుడు' అని ప్రార్థించడముతో, ఆ తాపసులలో వున్న అంగీరసుడనే ముని అతనికి జ్ఞానబోధ చేయసాగాడు.

**ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గత కార్తీక మహాత్మ్యే పంచదశ, షోడశాధ్యాయౌ(పదిహేను-పదహారు అధ్యాయములు) ఎనిమిదవ రోజు (అష్టమదిన) నాటి పారాయణము సమాప్తము**

**తొమ్మిదవరోజు పారాయణము**

**సప్తదశాధ్యాయము**

పూర్వోక్త ఉద్భృత పురుషునికి అంగీరసుడిలా ఉపదేశిస్తున్నాడు. నాయనా! ఒకప్పుడు కైలాసములో పార్వతీదేవికి శివుడు చెప్పిన విషయాలనే నీకిప్పుడు చెప్పబోతున్నాను శ్రద్ధగా విను.

ఉద పురుషునకు అంగీరసుడు చేసిన ఆత్మజ్ఞానబోధ

శ్లో॥ కర్మబంధశ్చ ముక్తిశ్చ కార్యంకారణ మేవ చ స్థూలసూక్ష్మం తథా ద్వంద్వ సంబంతో దేహముచ్యతే ? కర్మబంధము, ముక్తికార్యము, కారణము స్థూల సూక్ష్మము, ఈ ద్వంద్వ సంబంధితమే, దేహమనబడుతూంది.

శ్లో॥ అత్రబ్రూమ స్వమాధానం కోన్యోజీవస్త్వమేవహి స్వయం పృచ్ఛసిమాంకో2హం బ్రహ్మైవాస్మి న సంశయః ? జీవుడంటే వేరెవరూ కాదు, నీవే అప్పుడు- 'నేనెవర్ని?' అని నిన్ను నువ్వే ప్రశ్నించుకుంటే నేనే బ్రహ్మనై వున్నాను. ఇది నిశ్చయము' అనే సమాధానమే వస్తుంది. పురుష ఉవాచ: 'అంగీరసా! నువ్వు చెప్పిన వాక్యార్థ జ్ఞానము నాకు తట్టడం లేదు. నేనే 'బ్రహ్మను' అనుకోవడానికైనా బ్రహ్మ అనే పదార్థమును గురించి తెలిసి వుండాలి గదా! ఆ పదార్థ జ్ఞానము కూడా లేనివాడవైన నాకు మరింత వివరముగా చెప్పమని కోరుతున్నాను.'

అంగీరస ఉవాచ: అంతఃకరణానికీ, తద్వ్యాపారాలకీ, బుద్ధికీ సాక్షి - సత్, చిత్ ఆనందరూపీ అయిన పదార్థమే ఆత్మ అని తెలిసికొనుము. దేహము కుండవలె రూపాదివత్ గా వున్న పిండ శేషమూ - ఆకాశాది పంచభూతాల వలన పుట్టినదీ అయిన కారణముగా - ఈ శరీరము ఆత్మేతరమైనదే తప్ప 'ఆత్మ' మాత్రము కాదు. ఇదే విధముగా ఇంద్రియాలుగాని, అగోచరమైన మనస్సుగాని, అస్థిరమైన ప్రాణముగాని ం ఇవేవీ కూడా 'ఆత్మ' కాదు అని తెలుసుకో. దేనివలనైతే దేహేంద్రియాదులన్నీ భాసమానాలవుతున్నాయో! 'అదే 'ఆత్మ'గా తెలిసికొని - ఆ 'ఆత్మపదార్థమే నేనై వున్నాను' అనే విచికిత్సను పొందు. ఏ విధంగానైనా అయస్కాంతమణి తాను ఇతరాల చేత - ఆకర్షింపబడకుండా ఇనుమును తానాకర్షిస్తుందో అదే విధంగా తాను నిర్వికారియై బుద్ధ్యాదులను సైతము చలింప చేస్తున్నదే దానిని ఆత్మవాచ్యమైన 'నేను'గా గుర్తించు. దేని సాన్నిధ్యము వలన జడాలైన దేహేంద్రియ మనఃప్రాణులు భాసమానాలౌతున్నాయో అదే జనన మరణ రహితమైన ఆత్మగా భావించు. ఏదైతే నిర్వికారమై - నిద్రాజాగ్రత్ స్వప్నాదులనూ, వాటి ఆద్యంతాలను గ్రహిస్తున్నదో అదే నేనుగా స్మరించు. ఘటాన్ని ప్రకాశింప చేసే దీపం ఘటితమైనట్లే దేహేతరమై - 'నే'నబడే ఆత్మ చేతనే దేహాదులన్నీ భాసమానాలవుతాయి. సమస్తమూ పట్లా ఏర్పడుతూండే అనూహ్, అగోచర ప్రేమైకారమే నేనుగా తెలుసుకో, దేహేంద్రియ మనః ప్రాణాహంకారాల కంటే విభిన్నమైనదీ జనితత్వ అస్తిత్వ వృద్ధిగతత్వ, పరిణామత్వ, క్షీణత్వ, నాశంగతత్వాలనే షడ్వికారాలు లేని దానినే ఆత్మగా - అదే నీవుగా ఆ నీవే నేనుగా - నేనే నీవుగా 'త్వమేవాహం'గా భావించు. ఈ విధంగా 'త్వం' (నీవు అనే పదార్థ జ్ఞానాన్ని పొంది, తత్కారణాత్ వ్యాపించే స్వభావము వలన సాక్షాద్విధిముఖంగా తచ్ఛబ్దార్థాన్ని గ్రహించాలి ('తత్' శబ్దానికి 'బ్రహ్మ' అని అర్థము).

**శ్లో॥ అతద్వ్యవృత్తిరూ పేణ సాక్షాద్విధి ముఖేన చ వేదాంతానాం ప్రవృత్తిః స్యాత్ ద్విరాచార్య సుభాషితమ్ ॥**

'అతః' శబ్దానికి బ్రహ్మణమైన ప్రపంచమని అర్థం. 'వ్యావృత్తి అంటే ఇది కాదు. ఇదీ కాదు (నేతి నంఇతి, నంఇతో ఇదీ కాదు) అనుకుంటూ ఒకటొకటిగా ప్రతిదానినీ - కొట్టిపారవేయడం అంటే, ఈ చెయ్యి 'బ్రహ్మ (ఆత్మ) కాదు. ఈ కాలు 'ఆత్మ.. (బ్రహ్మ)' కాదు. అనుకుంటూ 'ఇది కాక పోతే మరి 'అది' ఏది? అని ప్రశ్నించుకుంటూ. పోగా పోగా మిగిలేదే 'బ్రహ్మ' (ఆత్మ) అని అర్థం. ఇక సాక్షా ద్విధిముఖాత్ అంటే - 'సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ' అనే వాక్యాల ద్వారా సత్యత, జ్ఞానం, ఆనందాలవల్లనే - 'ఆత్మ' నరయగలగాలని అర్థము.

ఆ 'ఆత్మ' సంసార లక్షణావేష్టితం కాదనీ, సత్యమనీ, దృష్టిగోచరము కాదనీ, చీకటిని ఎరుగనిదనీ - లేదా- చీకటికి అవతలిదనీ, పోల్చి చెప్పడానికి వీలు లేనంతటి ఆనందమయమనీ, సత్య ప్రజ్ఞాది లక్షణయుతమనీ, పరిపూర్ణమనీ - పూర్వోక్త సాధనల వలన తెలుసుకో.

(తరువాయి రేపటి సంచికలో)

# పంచదార, బెల్లం.. రెండింటిలో ఏది మంచిది



మరోవైపు, చెరకు రసాన్ని ఉడకబెట్టి దీనిని బెల్లం తయారు చేస్తారు. అందుకే కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్ వంటి అనేక విటమిన్స్, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ప్రాసెస్ చేసిన చక్కెర కంటే బెల్లంలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. అదే చక్కెరలో పోషకాలు ఉన్నప్పటికీ కేలరీలు ఎక్కువగా ఉంటాయి.

**బరువు తగ్గడం..** బరువు తగ్గాలనుకునేవారికి కైలీ జెన్నర్ గ్రీన్ స్మూతీ బెస్ట్ రెసిపీ అని అంటారు. చక్కెరకు బదులుగా బెల్లం తీసుకోవడం మంచిదని చాలా మంది నమ్ముతారు. అది నిజమేనా.. సెలబ్రిటీ న్యూట్రిషనిస్ట్ రుజుతా దివేకర్ మాట్లాడుతూ, ఇది సాధారణ పదార్థాల మార్పిడి కంటే కొంచెం కష్టంగా ఉంటుంది. తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో అప్‌లోడ్ చేసిన లేటెస్ట్ వీడియోలో రుజుతా చక్కెర బదులు స్వీట్స్‌లలో బెల్లం వాడడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు. బదులుగా, మీరు బెల్లం, చక్కెరను ఎప్పుడు వాడాలో ప్రస్తుత సీజన్, మీరు చేస్తున్న రకాన్ని బట్టి ఎంచుకోవాలి. తీపి పదార్థంతో ఇతర పదార్థాలన్నీ కలిపి ఉంటాయి.

**సీజన్‌ని బట్టి..** చలికాలంలో బెల్లం ఎక్కువ తీసుకోవాలి. ఎండాకాలంలో చక్కెర తీసుకోవడం మంచిదే. కాబట్టి, వింటర్‌లో మీరు నువ్వుల చిక్కీ, బెల్లంతో తయారు చేసిన స్వీట్స్‌ని ఇంట్లోనే తయారు చేసి తిని ఎంజాయ్ చేయొచ్చు. పోలీ, బజ్రా రోటీ, ఇతర వంటకాలతో పాటు ఈ స్వీట్స్ కోసం బెల్లంని ఎంచుకోవడం మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మరోవైపు, ఎండాకాలంలో అయితే షర్బత్, టీ, కాఫీల్లో చక్కెర బదులు శ్రీఖండ్, కరంజి, చక్కెర వేసుకోవడం మంచిదని చెబుతున్నారు.

ఏదేమైనప్పటికీ, ఇంట్లో చక్కెర వాడే బదులు వాడడం కంటే బెల్లం వాడడం మంచిదని ఆమె చెబుతున్నారు.

**ఈ స్వీట్స్ మంచివి..** గ్రీన్ జాక్ ఫ్రూట్ అంటే పనసకాయ, తెల్ల గుమ్మడికాయ ఇవి ఇప్పటి తరానికి తెలియని కూరగాయలు. కానీ, పోషకాలు నిండిన కూరగాయలు. పండుగల సీజన్స్‌లో ఇంట్లో వీటితో తయారు చేసిన స్వీట్స్ చేసుకుని తినడం మంచిది. అయితే చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

**వంట చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

1. మంచి ట్రెడిషనల్ వంటలు చేయడం మంచిది.
2. అందరూ ఆనందంగా తినేలా ఉండాలి.
3. ఫ్యామిలీతో కలిసి తినండి.

అయితే మంచిది కదా అని ఎక్కువగా ఎప్పుడు తినకూడదు. తగిన మోతాదులోనే తినడం మంచిది. వీటిని ఇలా తింటే ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఫిట్‌గా ఉంటారు.

# ఇవి తింటే.. వెన్నెముక స్ట్రాంగ్‌గా ఉంటుంది..!



మన శరీరంలో వెన్నెముక చాలా కీలకం. మనం నిటారుగా నిలబడాలన్నా, అటూ ఇటూ తిరగాలన్నా, బరువులు ఎత్తాలన్నా, వంగొని పనిచేయాలన్నా, సరిగా కూర్చోవాలన్నా బ్యాక్‌బోన్ స్ట్రాంగ్‌గా ఉండాలి. అయితే మారిన మన జీవన శైలి, చెడు ఆహార అలవాట్లు, కూర్చునే భంగిమల మూలంగా వెన్నెముకపై ఒత్తిడి పెరిగి రోజు రోజుకూ బలహీనంగా మారుతోంది. వెన్నెముక వీక్‌గా మారితే.. మెడనొప్పి, వెన్నునొప్పి, నడవడంలో ఇబ్బంది, తుంటిలో నొప్పి వంటివి రావచ్చు. అదే సమయంలో, చేతులు, కాళ్లు, అరికాళ్లు తిమ్మిరిగా ఉంటాయి. ముప్పై ఏళ్లు దాటిన తర్వాత వెన్నెముక వీక్ అవ్వడం స్టార్ట్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ముప్పై ఏళ్ల లోపు కొన్ని ఆహార పదార్థాలు మన డైట్‌లో చేర్చుకుంటే.. వెన్నెముక స్ట్రాంగ్‌గా ఉంటుందని చెబుతున్నారు.

**ప్లాంట్ ప్రొటీన్..**

మొక్కల నుంచి లభించే.. ప్రొటీన్ వెన్నెముక ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. నాన్ వెజ్ ఆహారం నుంచి లభించే ప్రొటీన్ కంటే.. ప్లాంట్ ప్రొటీన్ ఎక్కువ మేలు చేస్తుందని అంటున్నారు. శెనగలు, బఠానీ, తృణ ధాన్యాలు, క్వినోవా, సోయా, నట్స్, గింజలు, చియా సీడ్స్.. వీటన్నింటిలో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది. కాబట్టి వీటిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది.

**తాజా కూరగాయలు..**

తాజా కూరగాయలు ఎక్కువగా తీసుకుంటే.. ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ముఖ్యంగా వెన్నెముకను దృఢంగా చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. కూరగాయలు ఎక్కువగా తినేవారికి.. వెన్నెముక సమస్యలు రావని అంటున్నారు. మీ డైట్‌లో పాలకూర, బ్రోకలీ, కాలే చేర్చుకుంటే.. స్పైన్ ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి.

**డైరీ ఉత్పత్తులు..**

ముప్పై తర్వాత వెన్నెముక ఎముకలకు కాల్షియం చాలా అవసరం. పాల ఉత్పత్తులలో కాల్షియం మెండుగా ఉంటుంది. చీజ్, పాలు, పెరుగు మీ ఆహారంలో తీసుకుంటే.. మీ శరీరానికి కావలసినంత కాల్షియం లభిస్తుంది. ఇవి మీ ఆహారంలో చేర్చుకుంటే.. స్పైన్ స్ట్రాంగ్ అవుతుంది. అయితే, అతిగా మాత్రం తీసుకోవద్దు. ఇవి ఎక్కువగా తింటే.. శరీరంలో కొవ్వు పెరిగి బరువు పెరుగుతారు.

**ఈ హెర్బ్స్ తీసుకోండి..**

మీ ఆహారంలో ఖచ్చితంగా కొన్ని మూలికలను చేర్చండి. ఇవి స్పైన్ ఇన్ఫ్లమేషన్‌ను దూరం చేస్తాయి. మీరు ప్రతి రోజూ హెర్బల్ టీ తాగితే మంచిది. పసుపు, దాల్చినచెక్క, అల్లం, తులసి మొదలైన వాటిని మీ ఆహారంలో చేర్చుకోండి.

**ముదురు రంగు పండ్లు తినండి..**

స్పైన్ స్ట్రాంగ్‌గా ఉండేందుకు మీ ఆహారంలో తాజా పండ్లు తీసుకుంటే మంచిది. ముదురు రంగు పండ్లు తీసుకుంటే మంచిది. బెర్రీలు వెన్నెముక ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి కూడా మితంగా తీసుకోవాలి.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి..**

హెల్తీ వెయిట్ మేయింటేన్ చేయండి. యాక్టివ్‌గా ఉండండి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. శరీరాన్ని సాగదీసే స్ట్రెచ్ ఎక్సర్‌సైజ్‌లు, బరువులు ఎత్తడం లాంటివి చేయండి.

ఒత్తిడి కారణంగానూ.. వెన్నెముక సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఒత్తిడి తగ్గించుకోండి. ధ్యానం, యోగా, ప్రాణాయామం ప్రాక్టిస్ చేయండి.

# మునగాకు తింటే బరువు తగ్గుతారా



దొరుకుతుంటుంది. తక్కువ కేలరీలు, అధిక నీటి శాతం ఉన్న ఈ కూర ఆరోగ్యానికి చాలా మంచిది. తక్కువ శక్తి సాంద్రతను కలిగి ఉంటుంది. తక్కువ శక్తి సాంద్రతని కలిగి ఉన్న ఆహారాన్ని పుష్కలంగా తినడం వల్ల బరువు తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

**లెట్యూస్..**

పాలకూరలో కేలరీలు తక్కువగా ఉండడం వల్ల బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇది ఫైబర్, నీటితో నిండి ఉంటుంది. ఇది మిమ్మల్ని ఎక్కువ సమయం కడుపు నిండినట్లుగా ఉంచుతుంది. ఎక్కువగా తినకుండా చేస్తుంది. ఇందులోని తక్కువ కొవ్వు పదార్థం బరువు తగ్గించే విధంగా ఉంటుంది.

**మునగాకు..**

మొరింగ ఆకుల్లో క్లోరోజెనిక్ యాసిడ్ సహా యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి. ఇదిని కొవ్వుని కరిగించేందుకు రక్తంలో చక్కెర శాతాన్ని కంట్రోల్ చేసేందుకు సహాయపడుతుంది. మునగాకులో పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, జింక్, కాల్షియం సమృద్ధిగా ఉండటమే కాకుండా ఈ ఆకులు యాంటీ ఇన్ఫ్లమేటరీ కూడా ఇవి మీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

**బచ్చలికూర..**

ఈ కూరలోని ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. కేలరీలను శరీరం అబ్జార్బ్ చేసుకోందు. ఇది బెల్లీ ఫ్యాట్‌ని కరిగిస్తుంది. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

**బ్రోకలీ..**

బ్రోకలీ మంచి కార్బ్, ఫైబర్‌తో నిండిన వెజిటేబుల్. ఇది జీర్ణక్రియను మెరుగ్గా చేసి, మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. ఇందులో చక్కెర శాతం తక్కువగా ఉంటుంది. అదే విధంగా ఎక్కువ తినాలన్న కోరికలు తగ్గుతాయి. క్యాలరీలు తక్కువగా ఉండే బ్రోకలీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందుకే వీటిని రెగ్యులర్‌గా తినడం చాలా మంచిది.

**కాలే..**

కాలే.. ఇది సూపర మార్కెట్స్‌లో ఎక్కువగా

# షుగర్ ఉన్నవారు బ్రేక్‌ఫాస్ట్ ఎలా చేయాలంటే..

ఆరోగ్యకరమైన, సంతృప్తి కరమైన బ్రేక్‌ఫాస్ట్ అనేది మీ శరీర శక్తిని పోషకాలు, ఖనిజాలతో నింపే ఫ్యూయల్ లాంటిది. ఇది తిరిగి పనిలోకి రావడానికి అవసరమైన బలాన్ని ఇస్తుంది

**గుండె ఆరోగ్యం..**

ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్ మీ రోజుని ప్రారంభించి మీ ఆరోగ్యాన్ని బాగు చేసి చాలా రోజుల పాటు గుండె జబ్బులు రాకుండా ఉండేలా చేస్తుంది. అధ్యయనాలు బ్రేక్‌ఫాస్ట్ స్కిప్పర్‌లను అడ్డుపడే ధమనుల సంభావ్యతతో ముడిపెట్టాయి. ఇది హై కొలెస్ట్రాల్, రక్తపోటు, ఊబకాయం, మరెన్నో ఇతర లైఫ్‌స్టైల్ ప్రాబ్లమ్స్‌కి కారణమవుతుంది. ఇది స్ట్రోక్స్, గుండెపోటు ప్రమాదానికి దారి తీస్తుంది.

**బ్రెయిన్ హెల్త్..**

మీరు రెగ్యులర్‌గా బ్రేక్‌ఫాస్ట్ తీసుకుంటే మీర మీ మెదడుకి అవసరమైన ఫుడ్‌ని అందించనట్లే. దానిని దాటవేసే వారికి మానసికంగా స్ట్రాంగ్‌గా ఉంటారు. దీని వల్ల జ్ఞాపకశక్తి మెరుగ్గా మారుతుంది. పెరిగిన ఏకాగ్రత, ఉత్పాదకత స్థాయిలతో మిమ్మల్ని ప్రిపేర్ చేస్తుంది.

మీరు బ్రేక్‌ఫాస్ట్‌ని స్కిప్ చేసినప్పుడల్లా, ఆకలి పెరిగి జంక్‌ఫుడ్ తినాలనుకుంటారు. ఇది మీ నిర్లక్ష్యానికి ఫలితం. ఆకలితో, శక్తి తక్కువగా ఉండటం వల్ల వస్తుంది. అందువల్ల మీ బ్లడ్ షుగర్, ఇన్సులిన్, ఎనర్జీ లెవల్స్‌ని మంచి మార్గంలో స్థిరంగా ఉంచేందుకు ఎప్పుడు మంచి బ్రేక్‌ఫాస్ట్ తీసుకోండి. బ్రేక్‌ఫాస్ట్ తినడం వల్ల మీ శరీర గ్లూకోజ్ స్థాయిలు పునరుద్దరిస్తాయి. కాబట్టి, ఇది రోజంతా బ్రెయిన్ సరిగ్గా పనిచేసేందుకు సహాయపడుతుంది. ఈ విధంగా, క్రమం తప్పకుండా టైమ్‌కి తినడం అలవాటు చేసుకోవడం ద్వారా, మీరు సరైన పద్ధతిలో మీ జీవక్రియను కూడా పెంచుతారు.

**షుగర్ దూరం..**

బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం వల్ల షుగర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయని అధ్యయనాలు నిరూపించాయి. ఎందుకంటే, ఇది మీ రక్తంలో ఇన్సులిన్ స్పైక్‌లను తగ్గిస్తుంది. ఇన్సులిన్ నిరోధకతను దూరం చేస్తుంది. మరోవైపు, బ్రేక్‌ఫాస్ట్ మానేయడం అనేది నిరంతర ఇన్సులిన్ నిరోధకత వల్ల ఏర్పడే టైప్ 2 డయాబెటిస్‌తో సంబంధం కలిగి ఉంటుంది. బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయడం వల్ల మీరు మీ బాడీ ఇన్సులిన్ స్థాయిలు పడిపోవడానికి, లంచ్ తర్వాత మళ్ళీ వేగంగా పెరగడానికి అనుమతిస్తారు. టైప్ 2 డయాబెటిస్‌ను పొందడానికి అత్యంత ఫూల్‌ప్రూఫ్ మార్గం.

**బరువు తగ్గడం..**

మీరు అధిక బరువుని తగ్గించాలనుకుంటే క్రమం తప్పకుండా బ్రేక్‌ఫాస్ట్ మానేయడం సరికాదు. నిద్రలేచిన కాసేపటికే మంచి బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం రోజంతా మీ ఆకలి బాధలను అరికట్టడంలో సాయపడుతుంది. ఇది అతిగా తినడం వంటి సమస్యని దూరం చేస్తుంది. మిగతా ఫుడ్‌ని సరైన విధంగా తీసుకునేలా సాయపడుతుంది. కాబట్టి, మీరు మీ బరువు తగ్గించాలని అనుకుంటే పోషకమైన బ్రేక్‌ఫాస్ట్ గుడ్ ఆప్షన్.




**ఎందుకు స్కిప్ చేయొద్దంటే..**

రోజూ పోషకాహారంతో ఉన్న బ్రేక్‌ఫాస్ట్ తీసుకున్నవారితో పోలిస్తే తీసుకోని వారు శరీరానికి అవసరమైన పోషకాలు, విటమిన్లు, ఖనిజాలను కోల్పోతారు. అందుకే కచ్చితంగా బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవాలి. మీరు మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రొటీన్స్, తృణధాన్యాలు, పాలిష్ చేయని పప్పులు, లో ఫ్యాట్ మిల్క్ ప్రొడక్ట్స్, తాజా పండ్లు, కూరగాయలు తీసుకుంటే మీరు ఫ్యూచర్‌లో హెల్దీగా ఉన్నట్లే.

బ్రేక్‌ఫాస్ట్ రోజులో అత్యంత ముఖ్యమైన ఫుడ్. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, సరైన బరువు, దీర్ఘకాలిక సమస్యలకి దూరంగా ఉండడం వంటి వాటిపై శ్రద్ధ చూపే ఎవరైనా ప్రతిరోజూ నిద్రలేవగానే, మంచి, హెల్దీ బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం వారి డెయిలీ రొటీన్‌లో భాగం చేసుకోవాలి. అందుకే బ్రేక్‌ఫాస్ట్‌ని స్కిప్ చేయొద్దు.

# దీన్ని రోజూ తింటే కొలెస్ట్రాల్ మరియు గుండె జబ్బులు రాకుండా ఉండవచ్చని మీకు తెలుసా?



మీరు తరచుగా నట్స్ తినాలనుకుంటే, మీ టాప్ లిస్ట్‌లో వాల్‌నట్‌లను ఉంచండి. ఎందుకంటే మీరు మీ ఆహారంలో చేర్చుకోగలిగే అత్యంత పోషకమైన ఆహారాలలో వాల్‌నట్స్ ఒకటి. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్లు మరియు ఖనిజాలు ఉంటాయి. వాల్ నట్స్ లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల, ఇది ఒమేగా -3 కొవ్వు యొక్క గొప్ప మూలం. ఇది హృదయనాళ ఆరోగ్యానికి మేలు చేస్తుందని తేలింది.

ఒక కొత్త అధ్యయనం ప్రకారం, రెండు సంవత్సరాల పాటు రోజుకు కొన్ని వాల్‌నట్‌లను (సుమారు 1/2 కప్పు) తిన్న ఆరోగ్యవంతమైన సీనియర్లు వారి తక్కువ-సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ లేదా LDL, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించారు. అధ్యయనం యొక్క ఫలితాలు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ యొక్క ప్రధాన జర్నల్ 'సర్క్యులేషన్'లో ప్రచురించబడ్డాయి. వాల్‌నట్‌ల రోజువారీ వినియోగం గుండె జబ్బుల ప్రమాదాన్ని అంచనా వేసే LDL కణాల సంఖ్యను తగ్గిస్తుంది.

పరిశోధనలు చెబుతున్నాయి మునుపటి అధ్యయనాలు సాధారణంగా గింజలు మరియు ముఖ్యంగా వాల్‌నట్‌లు తక్కువ గుండె జబ్బులు మరియు స్ట్రోక్‌లతో సంబంధం కలిగి ఉన్నాయని చూపించాయి. దానికి ప్రధాన కారణం అవి ఎల్‌డిఎల్-కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడమే. ఇప్పుడు, మరొక కారణం ఉంది: అవి LDL నాణ్యతను మెరుగుపరుస్తాయి.

హృదయనాళ ప్రమాదాన్ని తగ్గిస్తుంది ఎల్‌డిఎల్ కణాలు వివిధ పరిమాణాలలో వస్తాయి. చిన్న, దట్టమైన ఎల్‌డిఎల్ కణాలు తరచుగా అథెరోస్క్లెరోసిస్‌తో సంబంధం కలిగి ఉన్నాయని పరిశోధన చూపిస్తుంది. అన్ని లిపోప్రొటీన్ల యొక్క పూర్తి చిత్రాన్ని పొందడానికి ఈ అధ్యయనం LDL కొలెస్ట్రాల్ స్థాయిలను మించిపోయింది మరియు ప్రతిరోజూ వాల్‌నట్‌లను తినడం వల్ల వారి హృదయనాళ ప్రమాదాన్ని తగ్గించే అవకాశం ఉందని పరిశోధకులు అంటున్నారు.

అధ్యయన వివరాలు వాల్‌నట్స్ అధ్యయనం యొక్క ఉప అధ్యయనం, పెద్ద, రెండు సంవత్సరాల యాదృచ్ఛిక నియంత్రిత ట్రయల్, ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి వాల్‌నట్‌లు దోహదం చేస్తాయో లేదో పరిశీలిస్తుంది. ఒక వ్యక్తి ఆహారం లేదా వారు ఎక్కడ నివసించినప్పటికీ, వాల్‌నట్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం ప్రయోజనకరంగా ఉందా అని పరిశోధకులు విశ్లేషించారు. ఈ అధ్యయనంలో 63 మరియు 79 సంవత్సరాల మధ్య ఆరోగ్యకరమైన, స్వతంత్రంగా జీవించే పెద్దలు 708 మంది (68 శాతం మహిళలు) ఉన్నారు. బార్సిలోనా, స్పెయిన్ మరియు లోమా లిండా, కాలిఫోర్నియాలో నివసిస్తున్నారు.

అధ్యయనం ఎలా నిర్వహించబడింది? పాల్గొనేవారు యాదృచ్ఛికంగా రెండు గ్రూపులుగా విభజించబడ్డారు: క్రియాశీల జోక్యం మరియు నియంత్రణ. జోక్య సమూహానికి కేటాయించిన వారు వారి సాధారణ రోజువారీ ఆహారంలో అరకప్పు వాల్‌నట్‌లను జోడించారు, అయితే నియంత్రణ సమూహంలో పాల్గొనేవారు ఎటువంటి వాల్‌నట్‌లను తినకూడదు. రెండు సంవత్సరాల తర్వాత, పాల్గొనేవారి కొలెస్ట్రాల్ స్థాయిలు పరీక్షించబడ్డాయి మరియు న్యూక్లియర్ మాగ్నెటిక్ రెసొనెన్స్ స్పెక్ట్రోస్కోపీ ద్వారా లిపోప్రొటీన్‌ల ఏకాగ్రత మరియు పరిమాణాన్ని విశ్లేషించారు.

అధ్యయనం యొక్క కీలక ఫలితాలు రెండు సంవత్సరాల తర్వాత, వాల్‌నట్ సమూహంలో పాల్గొనేవారు సగటున 4.3 mg/dL తక్కువ LDL కొలెస్ట్రాల్ స్థాయిని కలిగి ఉన్నారు మరియు మొత్తం కొలెస్ట్రాల్‌లో సగటున 8.5 mg/dL తగ్గింపును కలిగి ఉన్నారు. వాల్‌నట్‌ల రోజువారీ వినియోగం మొత్తం ఎల్‌డిఎల్ కణాల సంఖ్యను 4.3 శాతం మరియు చిన్న ఎల్‌డిఎల్ కణాల సంఖ్య 6.1 శాతం తగ్గింది. LDL కణాల ఏకాగ్రత మరియు కూర్పులో ఈ మార్పులు హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంతో సంబంధం కలిగి ఉంటాయి. ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ పురుషులలో 7.9 శాతం మరియు మహిళల్లో 2.6 శాతం తగ్గింది.

హృదయనాళ ఆరోగ్యం అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు ఉన్న వ్యక్తులకు, గింజ-సుసంపన్నమైన ఆహారం తర్వాత LDL కొలెస్ట్రాల్‌లో తగ్గింపు ఎక్కువగా ఉండవచ్చు. ప్రతిరోజూ కొన్ని వాల్‌నట్‌లను తినడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సులభమైన మార్గం.

చాలా మంది తమ ఆహారంలో నట్స్‌ని జోడించేటప్పుడు అవాంఛిత బరువు పెరుగుట గురించి ఆందోళన చెందుతారు. వాల్‌నట్‌లోని ఆరోగ్యకరమైన కొవ్వులు పాల్గొనేవారిలో బరువు పెరగడానికి కారణం కాదని అధ్యయనం కనుగొంది. ఫలితాలు రెండు సమూహాలలో సమానంగా ఉన్నాయి, కాబట్టి ఈ అధ్యయనం యొక్క ఫలితాలు ఇతర జనాభాకు సురక్షితంగా వర్తించవచ్చు, పరిశోధకులు నివేదిస్తున్నారు.

# రోజుకు రెండు ఖర్జూరాలు, ప్రాణాంతక వ్యాధులు సైతం దూరం



ఎడారి ప్రాంతంలో లభించే అద్భుతమైన ఔషధగుణాలు కలిగిన పండు ఖర్జూరం. ఖర్జూరం క్రమం తప్పకుండా తింటే..చాలా ప్రాణాంతక వ్యాధులు దూరమౌతాయి.

ఇండియలో ఖర్జూరంను డెకొరేటివ్ ఆహార పదార్థంగా వినియోగిస్తుంటారు. ఖర్జూరంను వివిధ రకాల మిఠాయిల తయారీలో వాడుతుంటారు. చాలా రకాల వంటల్లో ఖర్జూరం తప్పకుండా ఉపయోగిస్తారు. అయితే ఖర్జూరం అనేది అద్భుతమైన ఆరోగ్యపరమైన ఔషధం అని చాలా మందికి తెలియదు. రోజూ క్రమం తప్పకుండా ఖర్జూరం తింటే డయాబెటిస్, అల్జీమర్ వంటి తీవ్రమైన వ్యాధుల ముప్పు తగ్గుతుంది. గర్భిణీ మహిళలు ఖర్జూరం తింటే..కాన్పు సంబంధిత సమస్యలు తొలగిపోతాయి. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభించే ఖర్జూరం ఆరోగ్యానికి చాలా చాలా మంచిది.

**పాలతో ఖర్జూరం లాభాలు**

ఖర్జూరంలో ఫాస్ఫరస్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషక పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే కాల్షియం ఎముకల పటిష్టతకు ప్రయోజనకరం. ఇవి ఎముకల్ని స్ట్రాంగ్‌గా చేస్తాయి. ఎముకలకు సంబంధించి సమస్యలు దూరమౌతాయి. ఖర్జూరం తినడం వల్ల జాయింట్ పెయిన్స్ తగ్గుతాయి.

ఖర్జూరం కంటి వెలుగును పెంచుతుంది. ఇందులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. కంటికి సంబంధించిన సమస్యలు దూరమౌతాయి. అటు ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది. ఖర్జూరంలో ప్రొటీన్, ఐరన్, విటమిన్‌లు పెద్దమొత్తంలో ఉంటాయి. ఇందులోని ప్రొటీన్లు మజిల్స్‌ను బలోపేతం చేస్తాయి. దెబ్బతిన్న కణజాలాన్ని సెట్ చేస్తాయి.

శరీరంలో ఫైబర్ లోపం కారణంగా తలెత్తే మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలకు ఖర్జూరం అద్భుతంగా పనిచేస్తుంది. ఖర్జూరంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. మలబద్ధకం సమస్య నుంచి విముక్తి లభిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఖర్జూరంను పాలతో కలిపి తీసుకుంటే..కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రోజుకు రెండు ఖర్జూరం పండ్లు క్రమం తప్పకుండా తీసుకుంటే..ఎన్నో ప్రాణాంతక వ్యాధులు కూడా దూరమౌతాయి.

# పదవి లేకపోయినా ప్రజాసేవలోనే... గోడి వెంకట్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రతాప్ నగర్, 41 వ వార్డ్ లో వీధి దీపాలు వెలగక అనేక మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో వైసిపి నాయకులు గోడి వెంకట్ కు తెలియజేయగా, ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గోడి వెంకట్ స్వయంగా సంబంధిత అధికారులను కలిసి వారి సమన్వయంతో వీధి దీపాలను బాగు చేయించే పనిని చేపట్టారు. సుమారు 20 వీధిదీపాలను బాగు చేయించి కాలిపోయిన ఎల్ఈడి దీపాలను తొలగించి కొత్త దీపాలు ఏర్పాటు చేసారు. వీధి దీపాలు వెలగకపోవడం వలన దొంగలు చెలరేగిపోతున్నారని, ఈమధ్య సెల్ఫోన్ దొంగతనాలు ఎక్కువగా పెరిగిపోయినాయని, తెలుపుతూ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో అభివృద్ధికి కృషి చేయాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దివంగత పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టం శెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఆయన, జెసి కల్పనా కుమారి అమర జీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి చేయగల కార్యాన్ని సంకల్పం చేసుకోవాలన్నారు. ప్రత్యేక రాష్ట్రం పోరాటంతో వచ్చిందని అదేవిధంగా మంచిని గూర్చి పోరాటం చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ మాట్లాడుతూ మొదట ఆంధ్ర రాష్ట్రం తరువాత ఆంధ్రప్రదేశ్ ఎలా ఏర్పడినది వివరించారు. అంతకుముందు విద్యార్థినులు మా తెలుగు తల్లికి మల్లెపూదండ గేయాన్ని పాడారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ సాయిబాబా కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కొప్పాక జడ్పీహెచ్ పాఠశాల ఫ్యూచర్ వరల్డ్ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-22-23-WC-21, తేదీ. 27.10.22

**పని పేరు:** ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్ యొక్క (శ్రీకాకుళం పరిధి నందు) కోస్టల్ బెల్ట్ అంతటా ఓవర్ హెడ్ లైన్లను అండర్ గ్రౌండ్ కేబుల్‌తో రీప్లేస్‌మెంట్ చేయుట.

**టెండరు విలువ:** ₹ 1,29,16,851.94, బిడ్ సెక్యూరిటీ: ₹ 2,14,600/-, పని పూర్తి చేయు కాలం: 120 రోజులు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 25.11.2022న 1330 గంటలకు

**టెండరు తెరచు తేదీ మరియు సమయం:** 25.11.2022న 1600 గంటలకు

పూర్తి వివరములు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

ఏదైన జారీ చేయబడిన సవరణ కొరకు వెబ్‌సైట్‌ను మరొకసారి చూడవలసినదిగా విశ్వసనీయ టెండరు దారులకు సూచించటమైనది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్), వాల్తేరు

PR-657/N/22-23


### వైసిపీ నాయకులపై టీడీపీ ఆరోపణలు

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ గ్రామంలో జగనన్న ఇల్లు మంజూరులో అవకతవకలు అలాగే జగనన్న ఇల్లు మంజూరైన వాళ్ల దగ్గర డబ్బులు వసూలు, మంజూరైన ఫ్లాట్ అమ్ముకున్న, కొనుక్కున్న వాళ్ళ దగ్గర భారీగా సొమ్ము స్థానిక వైసీపీ నాయకులు వసూలు చేస్తున్నట్లు పరవాడ టిడిపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. కరెంటు మీటర్ కావాలన్నా వాటర్ పైప్ లైన్ కావాలన్నా మాకు డబ్బులు కట్టవలసిందే అని లబ్ధిదారులను వైసిపి నాయకులు బెదిరింపు లకు గురి చేస్తున్నట్లు తెలిపారు.

## అమేజాన్ ఫ్రెష్ పై ఈ "సూపర్ వేల్యూ డేస్" లో కిరాణా, శీతాకాలం అవసరాలు కోసం షాపింగ్ చేయండి

**నేషనల్, (విశాఖ సమాచారమ్):** అమేజాన్.ఇన్‌పై నవంబర్ 7 వరకు కొనసాగే 'సూపర్ వేల్యూ డేస్' సమయంలో మీ గ్రాసరీ బాస్కెట్ ను భర్తీ చేయడం ద్వారా ఈ కాలంలో లభించే ఆనందాలతో శరత్కాలాన్ని ఆహ్వానించండి మరియు మీకు ఇష్టమైన రుచులు, వంటలను ఆస్వాదించండి. అమేజాన్ ఫ్రెష్ పై షాపింగ్ చేయడం ద్వారా కస్టమర్స్ కిరాణా, కుటుంబ అవసరాలు, ప్యాకేజ్డ్ ఆహారాలు, స్నాక్స్ & పానియాలు మరియు నిత్యావసరాలు పై 45% వరకు తగ్గింపు పొందవచ్చు. ప్రసిద్ధి చెందిన దావత్, టాటా సంపన్, ఫార్చ్యూన్, డెట్టాల్ మరియు ఆశీర్వాద్ వంటి బ్రాండ్స్ నుండి కూడా కస్టమర్స్ తాము ఇష్టపడే ఆన్ లైన్ షాపింగ్ వేదిక నుండి ఉత్తేజభరితమైన ఆఫర్స్ యొక్క అనుభవాన్ని కూడా పొందవచ్చు.

కస్టమర్స్ ఎస్ బీఐ క్రెడిట్ కార్డ్ ఉపయోగించి తక్షణమే 10% డిస్కౌంట్ పొందవచ్చు మరియు కనీసం 2,500 రూపాయల విలువ చేసే కొనుగోళ్లతో క్రెడిట్ ఈఎంఐ మరియు 250 రూపాయలు వరకు డిస్కౌంట్స్ ను 2022, నవంబర్ 1-3 వరకు పొందవచ్చు మరియు 4-7 నవంబర్ 2022 వరకు 2,500 విలువ గల కనీస కొనుగోళ్లతో ఐసీఐసీఐ క్రెడిట్ & డెబిట్ కార్డ్ పై 10% తక్షణ డిస్కౌంట్ మరియు 300 రూపాయలు వరకు డిస్కౌంట్స్ పొందవచ్చు.

# ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేధం అమలు జనవరికి 26 కి వాయిదా

**అమరావతి:** ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై రేపటి నుంచి అమల్లోకి రావాల్సిన నిషేధం. సాంకేతిక పరిజ్ఞానం, తయారీ సామగ్రిని మార్చుకునేందుకు, సమకూర్చుకునేందుకు తగిన సమయం ఇవ్వాలంటూ ఫ్లెక్సీ తయారీదారుల విజ్ఞప్తి. వారి విజ్ఞప్తిని సీఎం దృష్టికి తీసుకెళ్లిన అధికారులు. సానుకూలంగా స్పందించిన సీఎం. ప్లాస్టిక్ ఫ్లెక్సీల రద్దు జనవరి 26 నుంచి అమల్లోకి తీసుకురావాలని ఆదేశం. ఈలోగా వారికి చేదోడుగా నిలవాలని అధికారులకు సీఎం ఆదేశం. సాంకేతిక పరిజ్ఞానం విషయంలో వారికి తగిన విధంగా తోడుగా నిలవాలన్న సీఎం. అలాగే సామగ్రిని మార్చుకునేందుకు అవసరం మేరకు రూ.20 లక్షల వరకు పావలా వడ్డీకే ఫ్లెక్సీ తయారీ దారులకు రుణాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించిన సీఎం. తాజా నిర్ణయంతో ప్లాస్టిక్ ఫ్లెక్సీల రద్దు అమలు జనవరి 26 కి వాయిదా. పర్యావరణ హితంకోసం ప్లాస్టిక్ ఫ్లెక్సీలను రద్దుచేస్తూ ఇదివరకే ప్రభుత్వం నిర్ణయం. కాలుష్యాన్ని నివారించే ఉద్దేశంతో ఈ నిర్ణయాన్ని ప్రకటించిన ప్రభుత్వం.

# పోరాటాల ఫలితమే ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి జిల్లా ఎస్పీ గౌతమి శాలి, అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ఆంధ్రరాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. మొట్టమొదటి భాష ప్రయుక్త రాష్ట్రాలలో ఆంధ్రరాష్ట్రం తోనే ఏర్పడినందుకు అందుకు కారణం అయినటువంటి అమరజీవి పొట్టి శ్రీరాములు, అలాగే ఈ ఉద్యమంలో పాల్గొన్న ఎందరో మహానీయులను స్మరించుకుంటూ ఈ రోజు మనం అందరం ఈ అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.ఒక రాష్ట్రం ఏర్పడ్డం వెనుక తరువాత రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి కృషి చేసినటువంటి ఎందరో మహానీయులను కూడా స్మరించుకోవాలి. వారి త్యాగఫలాలు మనకు, మన భావితరాలకు తప్పకుండా అందజేయడంలో పోలీసులు పాత్ర ఎంతో ఉందని, మనం సక్రమంగా పనిచేస్తూ రాజ్యాంగ బద్ధంగా ఈ రాష్ట్ర అభివృద్ధికి పాటు పడాలని, అందుకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ రాష్ట్ర అభివృద్ధికి మనమందరం పాటుపడదాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు నరసింహారావు, చంద్రశేఖర్, అప్పలనాయుడు, రామకృష్ణారావు, సతీష్ మరియు వెంకట్రావు తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చేయూత పథకంపై అవగాహన సదస్సు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 80వ వార్డ్ 19, 22, సచివాలయ పరిధిలో గల నిరుపేదలకు మహిళలకు చేయూత పథకం పై అవగాహన సదస్సు మంగళవారం అరుంధతి నగరం సచివాలయంలో మహిళలతో కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వాలు అమలు పరచలేని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ కొనియాడారు. ప్రతి సంవత్సరం 45 సంవత్సరాల నిండిన మహిళలకు చేయూత పథకం రాజకీయాలకు అతీతంగా ప్రతి మహిళకు అందిస్తున్నామని, ఆమె తెలియజేశారు. చేయూత పథకం ద్వారా లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు చేపట్టాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ స్కూల్ దీటుగా నాడు నేడు ద్వారా స్కూల్ అభివృద్ధి చేసి పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందిస్తున్నారని, చదివిన ప్రతి విద్యార్థికి ప్రతి సంవత్సరం అమ్మ ఒడితోపాటు పుస్తకాలు బ్యాగులు కూడా ఉచితంగా అందిస్తున్నారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు. పాలిమేరమణ, కాండ్రేగుల రాము, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, కేఎం నాయుడు, ఆళ్ల శంకర్రావు, కెప్టెన్ అప్పారావు, మద్దాల భీమేష్, పెంట కూడా సన్యాసినాయుడు, పెట్ల నాగేశ్వరావు, ఎం ఎస్ ఎన్ అప్పారావు. పార్టీ నాయకులు మహిళలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో వాలంటీర్లు కు యూనిఫామ్ అందజేత



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మునిసిపల్ వైస్ చైర్మన్ యిండుపూరుగున్నేశ్వరరావు సచివాలయం పరిధిలో ఉన్న వాలంటీర్లు కు తన సొంత నిధులతో ఉదారంగా అందజేశారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు ప్రత్యేకంగా యూనిఫారం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటరీ అందరకు ఒకే డ్రెస్ కోడ్ ఉంటుందని తెలిపారు ఆయన సొంత నిధులతో యూనిఫారం ఏర్పాటు చేశారు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేసే బాధ్యత వాలంటరీ తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు గారుపాటు 28 వ వార్డు కౌన్సిలర్ మజ్జి శశికర్ వాలంటీర్లు సచివాలయం సిబ్బంది మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాపు సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు టిడిపిపై చేస్తున్న విమర్శలు అర్థరహితం. జ్యోతుల నెహ్రూ




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాపు సామాజిక వర్గానికి టిడిపి ప్రభుత్వం అన్ని విధాలా న్యాయం చేసింది చేస్తుంది అని మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోమవారం రాజమండ్రి లో సమావేశం పెట్టి సమస్యలు పరిష్కరిస్తారని ఆశ పడితే కేవలం కాపు సామాజిక వర్గాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఉపయోగించారు. జిల్లా ఇంచార్జి మంత్రిగా పనిచేసిన బొత్స సత్యనారాయణ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి. కాపు సామాజిక వర్గానికి విలువ ఇవ్వలేదు.. ప్రణాళికా బద్ధంగా కాపులను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించడం దూరదృష్టకరం. చంద్రబాబు పై బురద చల్లేందుకు ప్రయత్నం చేశారు. గతించిన అంశాలు లెవనెత్తి అభాండాలు వేశారు.. బాధ్యత కలిగిన మంత్రులు, ప్రజాప్రతినిధులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చంద్రబాబు కాపులకు శత్రువుగా చూపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు నాటి ప్రభుత్వం లో కాపు రిజర్వేషన్ కల్పించేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశారు. మిగిలిన సామాజిక వర్గాలకు అన్యాయం చేయకుండా కాపుల రిజర్వేషన్ అమలు చేసే అవకాశాలను పరిశీలించారు. కేంద్రం ఇచ్చిన 10శాతం ఈ బి సి రిజర్వేషన్లలో 5శాతం కాపులకు కేటాయించిన సంగతి మరిచారా.30సంవత్సరాలు క్రితం జరిగిన రంగా హత్య ఇప్పటికీ కాపులతో పాటు బడుగు బలహీన వర్గాల కు కూడా తీరని లోటు. ద్వంద్వ వైఖరిని, విధానాలను విడనాడాలి.ప్రజాస్వామ్యం లో పార్టీ పెట్టే హక్కు ప్రతిఒక్కరికి ఉంది..జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత దూషణలు అవసరమా..ఇదో రకం రాజకీయ ఎత్తుగడ..నిన్నటి సమావేశం కాపు సామాజిక వర్గానికి ఎటువంటి ప్రయోజనం లేదు. అసలు నిన్న సమావేశంలో ప్రగల్భాలు పలికిన నాయకులు కేవలం కాపు సామాజిక వర్గానికి చెందిన వారు కనుకే ఈ స్థాయిలో ఉన్న విషయం మరువ కూడదు, కాపులను బిసి లో చేరుస్తానని చెప్పి రెండు సార్లు ఎన్నికల్లో గెలిచిన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి కూడా కాపు లకు చేసింది ఏమీ లేదని గుర్తు చేశారు, నాయకులు వాస్తవాలు చెప్పి కాపులకు లబ్ధి చేకూర్చండి, ప్రస్తుతం వైసీపీ నేతల వెన్నులో వనుకు పుట్టించే విషయం పవన్, చంద్రబాబు కలిసి ఎలక్షన్ కు వెళితే వారి భవిష్యత్తు కళ్ల ముందు కనబడటంతో వారు ఇటువంటి కులాల మధ్య చిచ్చు రగల్చాలని సభ్యులు ఆరోపించారు.

## ఎటువంటి ముందస్తు చెల్లింపు లేకుండానే హెూటల్ బుక్ చేసుకోవడానికి పర్యాటకులకు వీలు కలిగించే నూతన ఫీచరు

**న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** ఇండియా యొక్క అగ్రగామి ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీ అయిన మేక్‌మైట్రిప్, 'బుక్ విత్ నో పేమెంట్' అనే ఒక నూతన మరియు సృజనాత్మకమైన చెల్లింపు నమూనాను ప్రవేశపెట్టింది, అది దేశీయ మరియు అంతర్జాతీయ ప్రయాణికులు ఎటువంటి ముందస్తు చెల్లింపు లేకుండానే ఇండియాలో మరియు విదేశాల్లో ఒక హెూటల్ బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ విశిష్టమైన పురోగమనాత్మక ఫీచర్ మేక్‌మైట్రిప్ మరియు గోయిబీబో, యాప్ పైన అత్యధిక హెూటల్స్ పై అందుబాటులో ఉంటుందిబీ మరియు ప్రయాణికుడు వాస్తవంగా చెక్-ఇన్ చేసే తేదీకి ఐదు రోజులకంటే ఎక్కువ ముందుగా బుకింగ్ చేసినట్లయితే దీనిని అందుబాటు చేసుకోవచ్చు. అనిశ్చిత ప్రయాణ ప్రణాళికలతో లేదా చెక్-ఇన్ చేయడానికి 72 గంటలకు ముందు వరకు, ప్రయాణ తేదీకి చాలా ముందుగానే, హెూటల్ పాలసీ ప్రకారము, తర్వాత చెల్లింపు ఆప్షనుతో బుక్ చేసుకునే ప్రయాణికులకు ప్రయోజనం కలిగించడానికి, తద్వారా ఏదైనా ప్రయాణ సంబంధిత ఉత్కంఠను సులువు చేయడానికి గాను ఈ ఫీచర్ రూపొందించబడింది.

ప్రయాణికుడు ఒక హెూటల్ బుకింగ్ చేయడానికి గాను చెల్లింపు పద్ధతిని అధీకృతం చేయడానికి (UPI/ నెట్ బ్యాంకింగ్/ క్రెడిట్ మరియు డెబిట్ కార్డు మరియు వ్యాలెట్స్ తో సహా) కేవలం రు.1/- చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ సఫలం కాని బుకింగ్ విషయములో, బుకింగ్ మొత్తాన్ని అనగా రు.1/- ని మేక్‌మైట్రిప్ ఆటోమేటిక్ గా ఒరిజినల్ చెల్లింపు రూపానికి తిరిగి చెల్లింపు చేయడం మొదలుపెడుతుంది.

"గడచిన రెండు దశాబ్దాలుగా, మేము దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ హెూటల్ బుకింగ్స్ యొక్క ఎదుగుదలను తీర్చిదిద్దడానికి గాను అనేక ఉత్పత్తులకు మార్గదర్శనం చేశాము మరియు ఆవిష్కరించాము. మేము ఇప్పుడు వాడుకదారులు ఈ కొత్త ఫీచరుతో ఇండియా లోపున మరియు ప్రపంచవ్యాప్తంగా హెూటల్స్ ఎంచుకొని మరియు బుక్ చేసుకునే మార్గములో ఒక భారీ ముందడుగు వేస్తున్నాము," అన్నారు.

# ప్రగడను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావుకు కిడ్నీ ట్రాన్స్ఫరేషన్ ఆపరేషన్ విశాఖపట్నం అపోలో హాస్పిటల్ లో జరిగిన విషయం తెలుసుకొని మంగళవారం తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అపోలో హాస్పిటల్ లో ఐసీయూ లో ఉన్న నాగేశ్వరరావుని పరామర్శించారు. ఆపరేషన్ జరిగిన విషయం అడిగి తెలుసుకుని ఆపరేషన్ చేసిన ఎండి డాక్టర్ రవిరాజ్ తో సంప్రదించి మెరుగైన వైద్యాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ విషయాన్ని పార్టీ దృష్టికి తీసుకు వెళ్తానని చంద్రబాబు నాయుడుకు నారా లోకేష్ కు అచ్చన్న నాయుడుకు తెలియజేస్తానని అన్నారు నాగేశ్వరరావుకు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని త్వరగా కోలుకోవాలని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు.

# తోటగరవులో అక్రమ స్థలం స్వాధీనం




**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12 వ వార్డు , తోటగరువు లోగల బి. టి ఆర్ నగర్ లో కొండ కు ఆనుకున్న ఉన్న స్థలాన్ని అధికార పార్టీ స్థానిక నాయకుడు కబ్జా చేసినట్లు గుర్తించి తహసీల్దార్ పాల్ కిరణ్ ఆదేశాల మేరకు ఆర్. ఐ ప్రవీణ్, వీఆర్వో సత్యం దొర, 17 వ సచివాలయం మౌనిక సిబ్బందితో కలిసి వెళ్లి సుమారు అరవై గజాల స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఆ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టారు. ఈ స్థలం విలువ సుమారు 50 లక్షలు పైగా ఉండవచ్చని అంచనా వేశారు . ఎవరైనా ఇటువంటి భూకబ్జాలకు పాల్పడే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

# 12వ వార్డులో రాష్ట్ర అవతరణ దినోత్సవం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12 వ వార్డు లో రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని 12వవార్డు వైసీపీ అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవల గుర్తుచేసుకున్నారు . ఈ కార్యక్రమంలో 12వ వార్డు అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి , వైఎస్ ఆర్ సిపి రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందా రెడ్డి , అర్జున్, సూర్యారావు , రొంగలి శ్రీను మోహన్ ,సంతోష్ .కె. కోటేశ్వరావు, పొట్టి అప్పారావు, కనకరాజు, రాజులమ్మ , నాయకులు పాల్గొన్నారు.

# కమనీయం అప్పన్న కల్యాణం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# విద్యకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం మళ్ళ జగన్నాథం కళ్యాణ మండపంలో నాంది కాళీ ఫౌండేషన్ 25వ వార్షికోత్సవం మంగళవారం జరిగింది.నాంది ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎల్ జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు రత్నాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాలికలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఎంతో కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పేరుతో విద్యార్థులకు అనేక వసతులు కల్పించడం ద్వారా బాలికలు పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఇదే కాకుండా మహిళా సాధికారతకు తోడ్పడే విధంగా రాజకీయాల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్ ను కల్పించి గ్రామ సర్పంచి నుంచి మంత్రి పదవుల వరకు రిజర్వేషన్ అమలు చేస్తున్నారన్నారు. ఈ నాంది ఫౌండేషన్ యాజమాన్యం బాలికలు విద్యావంతులు కావాలని ప్రతి బాలిక విద్యను అభ్యసించాలని గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ రోజుల్లో బాలికలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై ఇలాంటి ఫౌండేషన్ ద్వారా అవగాహన కల్పించడం వారి అభివృద్ధికి దోహదం చేసే విధంగా చర్యలు చేపడుతున్నందుకు నాంది ఫౌండేషన్ ఛైర్మన్ ఆనందమహేంద్ర, వ్యవస్థాపకులు డాక్టర్ కే అంజిరెడ్డి, సంస్థ సీఈవో మనోజ్ కుమార్ అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా చేస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమానికి అడ్వకేట్ లక్ష్మి, డాక్టర్ యామని, ఫౌండేషన్ ఆర్గనైజర్ పద్మజ, పార్వతి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఎన్ఏఓబి నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాంబిల్లి మండలం వాడ నరసాపురం గ్రామం వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపడుతున్న ఎన్ఏఓబి మెయిన్ గేటు వద్ద రోడ్డుపై వేలాదిమంది నేవీ నిర్వాసితులు బైఠాయించి గత రెండు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈ రోజు నిర్వాసితులు చేస్తున్న ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం గారు సంపూర్ణ మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన ఆందోళన చేస్తున్న నిర్వాసితులను ఉద్దేశించి మాట్లాడుతూ 2005లో ఎన్ఏఓబి కి 4,800 ఎకరాల భూమి, శారదా, వరాహ నదులను రాంబిల్లి, ఎస్ రాయవరం మండలాల పరిధిలోగల తొమ్మిది గ్రామాల ప్రజలు త్యాగం చేశారన్నారు. వీరందరికీ న్యాయం చేయడంలో ప్రభుత్వాలు తీవ్రమైన అన్యాయం చేశాయన్నారు. ఫలితంగా 2011లో రాంబిల్లి నుండి ఉమ్మడి విశాఖ కలెక్టరేట్ వరకు రెండు రోజులు పాటు వేలాది మందితో పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీ లవ్ అగర్వాల్ గారు నిర్వాసితులతో ఒప్పందం చేసుకున్నారన్నారు. శారదా, వరాహ నదుల్లో చేపలు వేట చేసుకుంటున్న మత్స్యకారులందరికీ జెట్టి నిర్మాణం చేపడతామని, ఆ జెట్టి నిర్మాణం జరిగే వరకు ఎన్ఏఓబి నిర్మాణం జరిగినా చేపల వేటకు అంతరాయం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. నేడు దానికి భిన్నంగా చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టి చేపల వేటకు రావద్దని ఉక్కుంజారీ చేశారన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో నిర్వాసితులు రోడ్డెక్కి నిరసన చేసే దుస్థితికి తీసుకువచ్చారన్నారు. నిర్మాణ పనుల్లో స్థానికులకు 75% ఉపాధి కల్పిస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. స్థానిక నిర్వాసితులంటే ఎల్&టీ కంపెనీ ఉపాధి ఇవ్వకుండా మొండి చెయ్యి చూపిస్తుందన్నారు. ఎన్ఏఓబి నిర్మాణంలో తరలించిన వేల్పుగుండుపాలెం, దేవళ్లపాలెం, పిసినుగొట్టిపాలెం, రేవువాతాడ గ్రామాల ఎన్ఏఓబి నిర్వాసితుల కాలనీలో మౌలిక వసతులు కల్పించలేదన్నారు. ఉపాధి లేక నిర్వాసిత ప్రజలందరూ దీవస్థలో వున్నారన్నారు. మేజర్ కుమారులు, కుమార్తెలుకు ప్యాకేజీలు పూర్తిస్థాయిలో ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్య ధోరణితో జిల్లా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. నేవీలో భూములు, ఉపాధి కోల్పోయిన ప్రభావిత గ్రామాలైన చిన్న కళవలపల్లి, కొత్తపేట, గోవిందపాలెం, వాడపాలెం గ్రామాలను గుర్తించి ప్యాకేజీ అమలు చేయాలన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ప్రజాఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా అధికార యంత్రాంగాన్ని లోకనాథం హెచ్చరించారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ



**విజయనగరం:** రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ఈ ఏడాది పకడ్బంధీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. సుడిదోమ నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జరిగింది. ప్రస్తుత పంటల పరిస్థితి, ధాన్యం కొనుగోలుపై చర్చించి, పలు నిర్ణయాలు తీసుకున్నారు.

జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ, పలు మండలాల్లో వరికి సుడిదోమ సోకిందని, దీని నివారణకు వ్యవసాయశాఖ ద్వారా రైతులకు తగిన సలహాలను అందజేయాలని కోరారు. ముఖ్యంగా సోనామసూరి, సాంబ మసూరికి సుడిదోమ ఎక్కువగా ఆశించిదని చెప్పారు. మడ్డువలస ప్రాజెక్టు నుంచి నీటి విడుదల విషయంలో అధికారులు స్పష్టత నివ్వాలని సూచించారు. మొక్కజొన్న విత్తనాలను సబ్సిడీపై అందించాలని కోరారు.

కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ, సుడిదోమ నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వెంటనే రైతులకు తెలియజేయాలని, వ్యవసాయశాఖను ఆదేశించారు. సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న విత్తనాల వివరాలను రైతులకు తెలియజేయాలన్నారు. ప్రాసెస్ చేసిన, నాణ్యమైన విత్తనాలనే సూచించాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని, వారికి అవసరమైన విత్తనాలను సీజన్‌కు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. కాలువలు, చెరువుల్లో పూడికలను తొలగించి, రైతులకు సక్రమంగా సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు.

ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, 1121 రకం వరిపంటకు సుడిదోమ ఎక్కువగా ఆశిస్తోందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ముందుగానే పంట కోతకు వస్తుందని, అలాంటిచోట ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ, ఈ ఏడాది ధాన్యం కొనుగోలు ప్రక్రియకు పక్కా ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. ఆర్‌బికెల పరిధిలో రేపట్టినుంచి అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా పంట చేతికొచ్చే ప్రాంతాల్లో, ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిల్లర్ల జోక్యం లేకుండా చర్యలు తీసుకున్నామని, ఏ రైతు ధాన్యం ఏ మిల్లుకు వెళ్తుందో కూడా తెలియని విధంగా ఈ ఏడాది ప్రక్రియను ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. రైతు కళ్లం నుంచి ధాన్యం కొనుగోలు చేసినప్పటినుంచి, మిల్లుకు చేరేవరకు అడగడుగునా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, రైతు కష్టానికి తగిన ప్రతిఫలం పొందేవిధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని కోరారు. రైతులు గతేడాది ఎదుర్కొన్న ఇబ్బందులు మళ్లీ ఈ ఏడాది కూడా ఎదురవ్వకుండా చూడాలన్నారు. ముందుగానే మిల్లర్లనుంచి బ్యాంకు గ్యారెంటీలను తీసుకొని, ఈ నెల 15 నుంచే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని అన్నారు. ఈ ఏడాది కూడా చెరకును సంకిలి షుగర్ ఫ్యాక్టరీకి తరలించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిందని చెప్పారు. గతేడాది కంటే రూ.50 రూపాయలు అధికంగా ఈ ఏడాది చెరకు ధరను ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. టన్ను చెరకు ధరను, భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని రైతులకు రూ.2,680, ఎన్‌సిఎస్ ఫ్యాక్టరీ పరిధిలోని రైతులకు రూ.2,700గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఎన్‌సిఎస్ పరిధిలోని రైతులకు 7 చెరకు సేకరణ కేంద్రాలు, బీమసింగి రైతులకు 3 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది నాటికి భీమసింగి, ఎన్‌సిఎస్ చెరకు ఫ్యాక్టరీలు తెరిపించేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. రైతులు ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా తగిన చర్యలను తీసుకోవాలని బ్యాంకర్లను ఛైర్మన్ కోరారు.

సమావేశపు అజెండాను జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు వినిపించారు. చలి తీవ్రత పెరిగేకొలదీ సుడిదోమ బెడద తొలగిపోతుందని చెప్పారు. సుడిదోమకు వాడాల్సిన మందులను సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను, లక్ష్యాలను, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మీనా కుమారి వివరించారు. సలహామండలి సభ్యులు పలు సూచనలు చేశారు.

సమావేశంలో ఎంఎల్‌సిలు డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు, ఇందుకూరి రఘురాజు, వ్యవసాయ సలహామండలి సభ్యులు, వ్యవసాయ, అనుబంధ శాఖలు, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, తదితర శాఖల అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# అతిధేయ ఉపన్యాసం - తెలుగు నాటక రంగం విశిష్టత




ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగం విశిష్టత అనే అంశంపై ఆతిధేయ ఉపన్యాసం నిర్వహించబడింది. ఈ సమావేశానికి తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ప్రముఖ రంగస్థల కళాకారులు, దర్శకులు, నాటక ప్రయోక్త నాటకాలపై శతాధిక గ్రంథాలు రచించిన కొత్తపల్లి బంగార రాజు (రారాజు) ముఖ్యఅతిథిగా విచ్చేసారు.వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలుగులో నాటక సాహిత్యం ప్రారంభమైనప్పుడు మొదట అనువాదనాటకాలు వచ్చినప్పటికీ తదనంతర కాలంలో స్వతంత్ర భావజాలంతో తనదైన శైలిలో తెలుగు వారికే సొంతమైన పద్యాన్ని భూమికగా తీసుకొని పద్యనాటకాలు వెలువడ్డాయన్నారు. తిరుపతి వేంకటకవులు భారతకథామృతాన్ని పద్యనాటకాలుగా మలచి సామాన్యుని ముంగిట నిలిపారన్నారు . భారతీయ నాటకరంగంపై తెలుగు భావుటాని ఎగురవేసిన జంటకవులు తిరుపతి వారేనన్నారు ,ప్రదర్శనలో కొత్తపుంతలు తొక్కించి సామాన్యుడి నాలుకులపై నాటకంలోని పద్యాలను పాడుకునేలా చేసిన వైతాళికులు తిరుపతి వేంకటకవులని కొనియాడారు.నాటకం లో సంగీత మాధుర్యాన్ని ప్రవేశపెట్టిన ఘనత ధర్మవరం ,కోలాచలం వంటి వారికే చెందిందన్నారు. సమాజంలో మూఢవిశ్వాసాలను, లంచగొండితనం, వేశ్యాలోలత్వం, కన్యాశుల్కం, వరవిక్రయంవంటి సాంఘిక సమస్యలను ఇతివృత్తాలుగా గ్రహించి గురజాడ వెంకటప్పారావు, కందుకూరి వీరేశలింగం పంతులు, కాళ్ళకూరి నారాయణరావు వంటి నాటక కర్తలు సమాజ ఉద్ధరణకై పాటుపడ్డారనున్నారు. వారి రచనల్లో సమకాలీన సామాన్యుల భాష వాడటం తో ఆ నాటకాలకు ఎక్కడలేని గౌరవం, గుర్తింపు లభించాయని వారి రచనల్లో సమకాలీన జీవనచిత్రణ ,వాస్తవికత రెండూ సమపాళ్లలో మేళవించబడి పాత్రచిత్రణలో ప్రేక్షకులు తమను తాము బేరీజు వేసుకునే పరిస్థితి వచ్చింది కనుకనే ఈ నాటికీ వారి నాటకాలు అజరామమై ప్రదర్శింపబడుతున్నాయన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాటక సాహిత్యంలోనూ వస్తుతత్వంలోనూ మార్పు సంభవించాయన్నారు. ప్రజా నాట్య మండలి వంటివి ప్రజలపక్షాన నిలబడి వీధి నాటకాలకు ప్రాధాన్యత ను ఇచ్చాయని చివరకు జానపద కళారూపాలను నాటకాలలో ప్రవేశపెట్టి సమకాలీన సామాజిక సమస్యలను ప్రజల దృష్టి కి తీసుకువెళ్లాలా పాటుపడ్డాయన్నారు .పరిషత్ నాటక పోటీల రంగ ప్రవేశంతో సృజనశీలమైన నాటికలు వెలువడ్డాయని ప్రతి నాటిక ప్రజల జీవన చిత్రణను సందర్శించి వాటికి పరిస్కారమార్గాలను తెలియజేశామని నాటకం సాహిత్య చిత్ర శిల్పనాట్య కళల సమాహారమని అటువంటి కళలను బ్రతికించుకోవలసిన అవసరం నేటి సమాజం పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు డా అయ్యగారి సీతా రత్నం, డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ, డా బూసి వెంకటస్వామి, డా కట్టిపోగు రత్నశేఖర్, డా పెండ్యాల లావణ్య, అతుకూరి వెంకటేశ్వర్లు (యోగి), పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు, కాలువలు విస్తరణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి అమర్నాథ్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రోడ్లు కాలువల విస్తరణ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మంగళవారం స్థానికశారదా కాలనీలో 35.70 లక్షలతో రోడ్డు,కాలువలు విస్తరణ, 27 లక్షలతో నర్సింగరావుపేట పాత కరెంట్ ఆఫీస్ వీధిలో రోడ్డు, కాలువలు విస్తరణ పనులకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్,82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, జీవీఎంసీ కమిషనర్ కనకమహాలక్ష్మి , ఏఈ. సుమిత్ర , వైకాపా నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, డాక్టర్ రామ్మూర్తి, రాష్ట్ర యువజన విభాగ



కార్యదర్శి పలక రవి 83వ ఇంచార్జ్ జాజుల రమేష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, కొణతాల మురళీకృష్ణ, గైపురి రాజు, పాలమరశెట్టి మురళి,పెతకం శెట్టి జగన్మోహన్రావు,దాడి నారాయణరావు, డైరెక్టర్ గుండా రమేష్ గుప్తా,గున్నయ్య నాయుడు, సకల గోవింద్, ఆళ్ల నాగేశ్వరరావు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

జనహిత మ్యాట్రిమోనీ
తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, (మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003
వేదిక : ప్రహ్లాదపురం, ఆర్టీసీ డిపో ఎదురుగా
సింహాచలం రోడ్డు, విశాఖపట్నం

తేది: 6-11-2022 (ఆదివారం)
సమయం: ఉదయం 11.00 గం.ల నుండి
మధ్యాహ్నం గం. 3.00 వరకు
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై
బెంగుళూరు, పూణె వంటి ప్రముఖ
నగరాలలో పని చేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
9393949345, 8074541283
98492 76884 (వంగూరి గణేష్: విశాఖపట్నం)

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.